/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
02-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 243
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, సోమవారం, తిథి : తదియ ఉ.07.36 వరకు, నక్షత్రం: భరణి, సా:06.24 వరకు, వర్జ్యం: ఉ.06.14-07.48 వరకు, దుర్ముహూర్తం: మ.12.29-01.16 వరకు, రాహుకాలం: సా.07.38-09.07 వరకు




**చీపురు పట్టి.. చెత్తను ఎత్తి..**

ప్రధాని మోడీ శ్రమదానం! 2

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఈ రాత్రి

# నిద్ర పట్టదు



### కరప్షన్, కమీషన్ ఆ రెండు పార్టీల సిద్ధాంతం

**రూ.13,500 కోట్లతో పనులకు శ్రీకారం..**

- పలు అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు
- తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన వర్సిటీ ప్రకటన
- తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- తెలంగాణలో అవినీతి రహిత ప్రభుత్వం రావాలి
- తప్పుడు వాగ్దానాలతో.. మభ్యపెట్టే మాటలు చెప్పే ప్రభుత్వం కాకుండా అభివృద్ధి చేసే ప్రభుత్వం రావాలి
- వచ్చే ఎన్నికల తర్వాత చెప్పింది చేసే ప్రభుత్వం
- బీఆర్ఎస్ కారు స్టీరింగ్ మరో పార్టీ చేతిలో ఉంది
- సాగునీటి ప్రాజెక్టుల్లో భారీ దోపిడి.. రైతు పథకాల పేరుతో అక్రమ సంపాదన: ప్రధాని మోడీ

వివరాలు.. 11లో

### దేశంలో పండగ సీజన్ మొదలైంది

నా కుటుంబ సభ్యులారా చాలా సంతోషంగా ఉంది.. రాణి రుద్రమదేవి వంటి ధీరవనితలు పుట్టిన గడ్డ మనది. మహిళల గొంతు చట్టసభల్లో మరింత గట్టిగా వినిపించే రోజులు వస్తున్నాయి.. మహిళా రిజర్వేషన్ల చట్టంతో చట్టసభల్లో మహిళల సంఖ్య మరింత పెరుగుతుంది. పార్లమెంట్లో నారీ శక్తి బిల్లును ఆమోదించుకున్నాం.. మహిళలు ఇల్లు కట్టుకుంటే కేంద్రం పీఏంఏవై నిధులు ఇస్తోంది. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్ నడుస్తోందని చెప్పారు. నవరాత్రికి ముందే శక్తి పూజలు ప్రారంభించుకున్నాం

- ప్రధాని మోడీ

### ప్రధాని వస్తే సీఎం కలవట్లేదు



- కేసీఆర్‌కు తీరిక లేదు..
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- సీఎం కేసీఆర్ వైఖరితో తెలంగాణకు నష్టం
- తెలంగాణ చరిత్రలో మర్చిపోలేని రోజు ఇది
- జాతీయ పసుపు బోర్డు ప్రకటించిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## వాళ్ల గ్యారెంటీలనెవరు నమ్ముతారు..?



- కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయింది
- అరవై ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేశాం
- కెసిఆర్ అంటే నమ్మకం.. మోడీ అంటే అమ్మకం
- కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వం
- రాష్ట్రంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే: మంత్రి కేటీఆర్

**మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం ప్రతినిధి):** 130 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయింది. వారంటీ లేని ఆ పార్టీ గ్యారెంటీలు ఎలా ఇస్తుంది.. వాటి నెవరు నమ్ముతారు.. అరవై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ చేయని అభివృద్ధిని, అమలు చేయలేని సంక్షేమ పథకాలను తాము ఐదేళ్లలో చేసి చూపించాం.. అరవై ఏళ్ల కాలంలో అన్ని ప్రాంతాలను శూన్యంలోకి నెట్టేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ గ్యారెంటీలు అంటూ ముందుకు వస్తోంది.. వారి మాటలు విని ఓటు వేశారో.. రైతు బంధుకు రాం రాం పలికినట్లే.. దళిత బంధుకు జై భీమ్ అన్నట్లేనని ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల ..మిగతా 7లో



## ఓఆర్ఆర్ చుట్టూ సైకిల్ ట్రాక్..

ప్రారంభించిన మంత్రి కేటీఆర్ 6

2040 కల్లా హైదరాబాద్‌ను కార్బన్ ఎమిషన్ ఫ్రీ సిటీగా మార్చడమే ధ్యేయం: మంత్రి కేటీఆర్

## కేటీఆర్.. అడ్డగోలుగా మాట్లాడొద్దు

### మీ భాష, ప్రవర్తన ఇకనైనా మార్చుకోండి..

- పదేళ్లలో ఒక్క బహుళార్థక సాధక ప్రాజెక్టును కట్టారా..?
- సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు
- రాబోయే ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని వెల్లడి



వివరాలు 10

## పేదరికమే కొలమానంగా సంక్షేమ ఫలాలు



- ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.90వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ : ఎమ్మెల్సీ కవిత
- గిరిజన రిజర్వేషన్ల పెంపుతో విద్య ఉపాధిలో అనేక అవకాశాలు
- తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి చరిత్ర సృష్టించిన కేసీఆర్
- ఆర్యవైశ్య సంఘ భవనం ప్రారంభంలో ఎమ్మెల్సీ కవిత
- మాటలు చెప్పేవారు కావాలా..? చెప్పింది చేసేటోళ్లు కావాలా?
- మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బలంగా చెబుతున్నా

వివరాలు.. 2లో



## టీఎస్‌పీఎస్సీ బోర్డు మెంబర్లంతా అనర్హులే

రాజకీయ పునరావాస కేంద్రంగా టీఎస్‌పీఎస్సీ: రేవంత్ రెడ్డి 2











## చీపురు పట్టి.. చెత్తను ఎత్తి..

### ప్రధాని మోడీ శ్రమదానం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : మహాత్మా గాంధీ జయంతి (అక్టోబరు 2) పురస్కరించుకుని నేడు దేశవ్యాప్తంగా స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. 'స్వచ్ఛతాహి సేవా'లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం ఓ గంట శ్రమదానం చేయాలని కోరారు. ఈ క్రమంలోనే ఫిట్నెస్ ఇన్ఫ్లూయెన్సర్ అంకిత్ బైయాన్‌పురియాతో కలిసి ప్రధాని మోడీ శ్రమదానం చేశారు.



స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. చెత్తను గంపల్లోకి ఎత్తారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. దేశమంతా స్వచ్ఛతపై దృష్టి సారిస్తోన్న తరుణంలో.. అంకిత్ బైయాన్‌పురియా, నేను కలిసి ఇదే కార్యక్రమం చేపట్టాం. కేవలం పరిశుభ్రతకే పరిమితం కాకుండా.. ఫిట్నెస్, ఆరోగ్యాన్ని కూడా ఇందులో మిళితం చేశాం. ఈ కార్యక్రమం.. పరిశుభ్ర, ఆరోగ్య భారతం సందేశాన్ని అందిస్తోంది' ప్రధాని మోడీ పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్ తదితరులతోపాటు బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో భాగమయ్యాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ప్రకారం.. దేశవ్యాప్తంగా 9.20 లక్షలకు పైగా ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

## 350 ఏళ్ల తర్వాత భారత్‌కు రానున్న శివాజీ ఆయుధం..

- లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం నుంచి పులి పంజా ఆయుధాన్ని తీసుకువస్తున్నారు



న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : ఛత్రపతి శివాజీ మహారాజ్ 1659లో వాడిని ఆయుధం పులి పంజా ఆకారంలో ఉండే 'వాఘ్ నఖ్' భారతదేశానికి రాబోతోంది. నవంబర్ నెలలో లండన్ నుంచి భారత్‌కి ఈ ఆయధాన్ని తీసుకురానున్నారు. దీన్ని తీసుకువచ్చేందుకు మహారాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సుధీర్ ముంగంటివార్ అవసరమైన ఒప్పందంపై మంగళవారం లండన్‌లో సంతకాలు చేయనున్నారు. ఈ ఏడాదితో ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం చేసి 350 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ 'వాఘ్ నఖ్' ఆయుధాన్ని స్వదేశానికి తీసుకురానున్నారు. మూడు సంవత్సరాల ప్రదర్శన కోసం లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం నుంచి పులి పంజా ఆయుధాన్ని తీసుకువస్తున్నారు. ''మొదటి దశలో మేము వాఘ్ నఖ్ ను తీసుకువస్తున్నాము. నవంబర్ లో ఇక్కడికి తీసుకురావాలి, దాని కోసం మేము ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేస్తున్నాము. శివాజీ బీజాపూర్ సుల్తాన్ అఫ్జల్ ఖాన్ ను ఈ ఆయుధంతోనే సంహరించారు.''అని సుధీర్ ముంగంటివార్ అన్నారు. ముందుగా వాఘ్ నఖ్ ను దక్షిణ ముంబైలోని ఛత్రపతి శివాజీ మ్యూజియంలో ఉంచుతారు. దీంతో పాటు దేశంలోని మరో నాలుగు ప్రాంతాల్లో ఈ ఆయుధాన్ని ప్రదర్శనకు ఉంచాలని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు మ్యూజియం వర్గాలు తెలిపాయి. 1659లో జరిగిన ప్రతాప్గఢ్ యుద్ధంలో శివాజీ యుద్ధం చేసి అఫ్జల్ ఖాన్ ను చంపేసి ఆదిల్షాహీ దళాలను ఓడించారు. తక్కువ సైనిక బలం ఉన్నప్పటికీ అఫ్జల్ ఖాన్ సేనల్ని శివాజీ ఓడించారు. ప్రస్తుతం మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని ప్రతాప్ గఢ్ కోట ముందు అఫ్జల్ ఖాన్ ని చంపారు. క్రూరుడైన అఫ్జల్ ఖాన్ ను చంపడానికి వాఘ్ నఖ్ ని ఉపయోగించారని సుధీర్ ముంగంటివార్ అన్నారు. వాఘ్ నఖ్ మాకు ప్రేరణ , శక్తి అని ఆయన తెలిపారు.

# పేదరికమే కొలమానంగా సంక్షేమ ఫలాలు



నిజామాబాద్, అక్టోబర్ 1 (మనం ప్రతినిధి): ఎస్టీ సబ్ ప్లాన్ కింద 90 వేల కోట్ల రూపాయాలు కేటాయించిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం ద్వారా గిరిజన బిడ్డలకు విద్యా, ఉపాధిలో అదనపు అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేయనున్న బంజారా భవన నిర్మాణ పనులను కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని చెప్పారు. అయినా కూడా తెలంగాణ గిరిజనుల రిజర్వేషన్లను ఎందుకు పెంచలేదన్నది ప్రధాని నరేంద్ర మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లు వేచిచూసి ఇక ఏడాదిన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లను 10శాతానికి పెంచిందని స్పష్టం చేశారు. తద్వారా గిరిజనులకు విద్యలో, ఉపాధిలో ప్రయోజనం కలుగుతోందని అన్నారు. రిజర్వేషన్ పెంచిన తర్వాత దాదాపు 3985 మంది గిరిజన బిడ్డలకు అదనంగా ఇంజనీరింగ్ సీట్లు వచ్చాయని, 195 మందికి మెడికల్ కాలేజీల్లో అదనంగా సీట్లు లభించాయని వివరించారు. సమాజానికి మంచి జరగాలన్న ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ రిజర్వేషన్లను పెంచారని, రాజకీయం కోసం కాదన్నది ఈ లెక్కలు నిరూపిస్తున్నాయని స్పష్టం చేశారు. నిర్ణయం వల్ల గిరిజనుల తరతరాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ కు కేటాయించే నిధులను గత ప్రభుత్వాలు ఇతర అవసరాల కోసం మళ్లించేవని, కానీ 10 పదేళ్లలో ఎస్టీ సబ్ ప్లాన్ కు రూ. 90 వేల కోట్లు కేటాయించిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పోడు పట్టాలు, రైతు బంధు, రైతు బీమా, ఫీజు రియింబర్స్ మెంట్ వంటి అనేక ప్రయోజనాలు గిరిజనులకు లభిస్తున్నాయన్నారు. 178 మోడల్ పాఠశాలలను నిర్మించామని, అన్నింటికీ జూనియర్ కాలేజీలుగా విస్తరిస్తున్నామని చెప్పారు. 60 ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ 90 పాఠశాలలను ఏర్పాటు చేస్తే 9 ఏళ్లుగా పరిపాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ190 పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ప్రతీ జిల్లా కేంద్రంలో హాస్టల్ తో కూడిన డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేసిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సమ్మక్క సారక్క మేడారం జాతరకు ఇప్పటి వరకు రూ. 400 కోట్లు ఇచ్చామని, ప్రతీ తండాకు రోడ్లు వేశామన్నారు. 3200పైగా తండాలను గ్రామ పంచాయతీ హోదా కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. బంజారాల కోసం సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నో పనులు చేసిందని, ఎన్ని పనులు చేసినా కూడా రాష్ట్రంలో 10 లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వచ్చిందంటే అది కేవలం గిరిపత్రుల వల్లనే వచ్చిందని తాను ఎప్పుడూ చెబుతుంటానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వరంగల్ ప్రాంతంలో ఓ తండాలో నిద్రించిన క్రమంలో అక్కడే ఇళ్లు దగ్ధమయ్యి బిడ్డ పెళ్లి కోసం దాచుకున్న డబ్బు పోవడంతో వారు సీఎం కేసీఆర్ ను ఆశ్రయించి రూ. 50 వేలు ఇస్తే బిడ్డ పెళ్లి చేస్తామని వారు అన్నారని, ఆ మాట గుర్తుంచుకున్న సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేశారని వివరించారు.

**పేదరికమే కొలమానంగా సంక్షేమ ఫలాలు**

పేదరికమే కొలమానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోందని, ఏ కులంలో అయినా పేదవారు ఉంటే వారికి ప్రభుత్వం అండగా నిలబడుతూ పనిచేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నిజామాబాద్‌లో జరిగిన బిగాల కృష్ణమూర్తి ఆర్యవైశ్య భవన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ.... పేద ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన ఇళ్లలో ఆడబిడ్డ పెళ్లి జరిగితే గతంలో ఏ ప్రభుత్వమైనా చేదోడు వాదోడుగా నిలబడిందా అన్న విషయాన్ని ఆలోచించాలని కోరారు. పూర్వకాలం నుంచి వైశ్యలు పది మందికి అన్నంపెట్టేవాళ్లన్న పేరు ఉందన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం కూడా తమ పార్టీ కల్పిస్తోందని, నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించామని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.5 కోట్లను ఇచ్చిందని గుర్తు చేశారు. స్థానికంగా యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్ధేశంతో నిజామాబాద్ లో ఇటీవల ఐటీ హబ్ ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరిన్ని సాఫ్ట్ వేర్ కంపెనీలు వస్తాయని చెప్పారు. మరొక కంపెనీ కూడా పరిశ్రమను స్థాపించడానికి ముందుకొచ్చిందని, 260 సీట్లు తీసుకుంటామని ఆ కంపెనీ వర్గాలు అంటున్నాయని వెల్లడించారు. గణేష్ గుప్తాకు అండగా నిలబడాలని ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## మాటలు చెప్పేవారు కావాలా..? చెప్పింది చేసేటోళ్లు కావాలా?

ఎన్నికలు వస్తున్నాయంటే చాలా మంది వచ్చి మాటలు చెబుతుంటారు. కానీ, చెప్పేటోళ్లు ఎవరు ? చెప్పింది చేసేటొళ్లు ఎవరనేది గుర్తుపట్టాలి. గతంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే తెచ్చుకోడానికి చాలా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేది. ఇప్పుడు తెలంగాణలో ఆ పరిస్థితి లేదు' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మహ్మదాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే హనుమంతు షిండేతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. అన్ని వర్గాల గురించి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆలోచిస్తోంది కాబట్టే మరోసారి తమ పార్టీ అధికారంలోకి వస్తుందని బలంగా చెబుతున్నామన్నారు.

గతంలో ప్రభుత్వాలు వచ్చాయి.. పోయాయని.. ప్రజల కోసం పనిచేసిన సర్కారును చూడలేదన్నారు. మానవత్వం ఉన్న మనిషి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ప్రతీ ఇంటికి పథకాలు చేరుతున్నాయని స్పష్టం చేశారు. హనుమంతుడి గుడి లేని ఊరు ఉండదు.. కేసీఆర్ పథకం అందని ఇల్లు ఉండన్నది వాస్తమని చెప్పారు. ప్రతీ ఇంటికి మంచినీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, పెన్షన్ తదితర అనేక పథకాలు వస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ ఖజానాకు ఒక పైసా వచ్చిందంటే అందులో సగం పేదవారికి పెట్టాల్సిందేనని బీఆర్ఎస్ ప్రభుత్వ విధానమని ప్రకటించారు.

రాష్ట్ర బడ్జెట్ రూ.2.9 లక్షల కోట్లుగా ఉంటే.. అందులో పెన్షన్లకే రూ.45వేలకోట్లు ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదని తెలిపారు. ప్రజల పట్ల ఆలోచన చేసే ముఖ్యమంత్రి ఉన్నారు కాబట్టి ప్రజలు అడగకున్నా అన్నీ చేస్తున్నారన్నారు. అడగకున్నా ప్రజల అవసరాలను అంచనా వేసి అనేక కార్యక్రమాలను, పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. కొత్త మండలం కల నిజమైందని, కల సాకారమవడంలో స్థానిక ఎమ్మెల్యే హనుమంతు షిండే కృషి ఉందని తెలిపారు. కొత్త మండలం నేపథ్యంలో మంచి పనులు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయించుకోడానికి సీఎం కేసీఆర్తో హనుమంతు షిండే చర్చించారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పాలసీల్లో షిండే పాత్ర మరింత ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో హనుమంతు షిండే భారీ మెజారిటీతో గెలుస్తారని స్పష్టం చేశారు.

# టీఎస్‌పీఎస్సీ బోర్డు మెంబర్లంతా అనర్హులే



హైదరాబాద్, అక్టోబర్ 1 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల్లో అవకతవకలపై కాంగ్రెస్ ఉద్యమిస్తూనే ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీఎస్‌పీఎస్సీని ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకుందని ఆరోపించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్‌తో పాటు కోదండరామ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, విద్యార్థి, నిరుద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పించేందుకే అనర్హులను టీఎస్‌పీఎస్సీ బోర్డు మెంబర్లుగా నియమించారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. గుమస్తా స్థాయి కూడా అర్హత లేని వారు గ్రూప్ 1 పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. బోర్డు నియమకాల్లో అనర్హులను నియమిస్తే అల్లకల్లోలం జరుగుతుందని ముందే చెప్పామన్నారు రేవంత్ రెడ్డి. సరైన సూచనలను ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని.. ఇప్పుడు లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కంప్యూటర్లతో పేపర్లు లీకేజీ అవుతుంటే ఐటీ మంత్రి కేటీఆర్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్‌జూకు పబ్లిక్ సర్వీస్ కమిషన్, కేసీఆర్‌జూకు కాళేశ్వరం ప్రాజెక్టు, కవితకు సింగరేణిలు ఏటీఎంలుగా మారాయిన రేవంత్‌జూరెడ్డి ఆరోపించారు. సీఎం కార్యాలయంలో పనిచేసే వ్యక్తుల బంధువులే టీఎస్‌జూపీఎస్సీ బోర్డులో అక్రమాలకు పాల్పడ్డారని.. వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గ్రూప్ 1 పరీక్ష విషయంతో ప్రభుత్వం తప్పులను హైకోర్టు తప్పుబట్టినా.. ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు రేవంత్ రెడ్డి. కొట్లాడి తెలంగాణను సాధించుకున్నాం గానీ.. సరియైన నాయకుడిని తెచ్చుకోలేకపోయాం.. ఇకనైనా నిరుద్యోగులు, యువత ఆలోచించాలని రేవంత్ రెడ్డి కోరారు.

రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి బోర్డు సభ్యులుగా నియమించారని ఆరోపించారు. పేపర్ లీకేజీ జరిగినప్పుడే బోర్డును రద్దు చేసి అర్హులను నియమించి ఉంటే.. ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. నియామకాలు చేపట్టాల్సిన బోర్డులోనే శాశ్వత నియామకాలు లేవన్నారు. ఈ నిర్లక్ష్యానికి కారణం సీఎం కేసీఆర్ కాదా? అని రేవంత్ ప్రశ్నించారు. సరియైన విధానంలో పరీక్షలు నిర్వహించకపోవడంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు సమీక్ష చేయలేయడం లేదని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ రద్దుకు బదులు.. భారాస ప్రభుత్వాన్ని రద్దు చేయడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమన్నారు.

# విధి లేని పరిస్థితిలోనే కోర్టును ఆశ్రయించా..

### కోర్టులోనైనా నాకు న్యాయం జరుగుతుందని..

### ఎమ్మెల్యే సీతక్క హాట్ కామెంట్స్


### ప్రభుత్వపరంగా వచ్చిన నష్టపరిహారం ఎమ్మెల్యేల సమక్షంలో అందించాలి

హైదరాబాద్, అక్టోబర్ 1 (మనం న్యూస్):విధి లేని పరిస్థితిలోనే కోర్టును ఆశ్రయించా కోర్టులోనైనా నాకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. ములుగుపై బీఆర్ఎస్ వివక్ష చూపిస్తుందని మండిపడ్డారు. ప్రతి ఎమ్మెల్యేకు నిధులు ఇచ్చి ప్రభుత్వం ములుగు నియోజకవర్గానికి ఇచ్చిన నిధులను ఎందుకు మంజూరు చేయడం లేదన్నారు. పలుకులు నియోజకవర్గంపై మిడతల దండు లాగా అధికార పార్టీ నేతలు దాడి చేస్తున్నారని అన్నారు. సరైన ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కోట్లు ఖర్చుపెట్టి ఓడగొట్టడానికి చేస్తున్న రివ్యూ మానేసి ములుగు నియోజకవర్గం నిధులు ఎందుకు ఆగిపోయాయో వాటిపైన రివ్యూ చేయండి సీఎం గారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితిలోనే కోర్టును ఆశ్రయించా కోర్టులోనైనా నాకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వపరంగా వచ్చిన నష్టపరిహారం ఎమ్మెల్యేల సమక్షంలో అందించాలి కానీ ఇక్కడ అధికార పార్టీ నేతల సమక్షంలో నష్టపరిహారాలను అందిస్తున్నారని మండిపడ్డారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు మిడతల దండయాత్ర చేశారని సీతక్క ఆరోపించారు. తన నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క గత వారం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు పంపింది. తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినందునే తన నియోజకవర్గానికి నిధులు మంజూరు కావడం లేదని సీతక్క ఆరోపించారు. దాదాపు 20 ఏళ్లుగా ములుగు ప్రజలకు సేవ చేస్తున్నానని సీతక్క తెలిపారు. గెలిచినా ఓడినా అది ప్రజల మధ్యే అని ఆమె గుర్తు చేశారు. వరదలు, కరోనా, అగ్ని ప్రమాదాల సమయంలో అధికార పార్టీ నాయకులు ఎక్కడికి వెళ్లారని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నందున బీఆర్ఎస్ నేతలు నియోజకవర్గంలో మొగ్గు చూపుతున్నారని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్‌కు చెందిన బడే నాగజ్యోతి వచ్చే ఎన్నికల్లో ములుగు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. గత నెల 21న కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో నాగజ్యోతికి చోటు దక్కింది. నాగజ్యోతి ములుగు జిల్లా పరిషత్ చైర్పర్సన్గా ఉన్నారు. సీతక్కను ధీటుగా ఎదుర్కొనే అభ్యర్థి నాగజ్యోతి అని పార్టీ భావించింది. నాగజ్యోతిని బరిలోకి దింపారు. ములుగు అసెంబ్లీ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకునేలా ఆ పార్టీ నాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. నాగజ్యోతిని అభ్యర్థిగా ప్రకటించడంతో బీఆర్ఎస్ నేతలు ఈ నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ తరుణంలో సీతక్క తన నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. సీతక్క గతంలో ములుగు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రాతినిధ్యం వహించారు. రేవంత్ రెడ్డితో పాటు ఆమె టీడీపీని వీడారు. కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డికి సీతక్క ప్రధాన అనుచరురాలు. సీతక్క గతంలో నక్సలైట్గా పనిచేసింది. జనజీవన స్రవంతిలో చేరిన సీతక్క టీడీపీలో చేరారు. ములుగు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. బడే నాగజ్యోతి తల్లిదండ్రులు కూడా నక్సలైట్లే. దీంతో బీఆర్ఎస్ నాగజ్యోతిని బరిలోకి దింపిందన్న ప్రచారం లేకపోలేదు.



## అవినీతి కేసులో ఇద్దరు పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు

జమ్మూ, అక్టోబర్ 1 : జమ్మూ కాశ్మీర్లో ఇద్దరు పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. అవినీతి కేసులో బుద్గాం అదనపు పోలీసు సూపరింటెండెంట్ గౌహర్ అహ్మద్ ఖాన్, ఇటీవల అరెస్టయిన డీఎస్పీ ఆదిల్ ముస్తాక్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వును జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ హోం శాఖ ఆదివారం జారీ చేసింది. అవినీతి నిరోధక చట్టం-1988లోని సెక్షన్లు 7, 7ఏ, సెక్షన్లు 167, 193 కింద వారిపై కేసు నమోదు చేశారు. మరోవైపు సెప్టెంబర్ 21 నుంచి డీఎస్పీ ఆదిల్ ముస్తా సస్పెన్షన్ విధించనున్నట్లు జమ్మూ కాశ్మీర్ హోం శాఖ పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 201, 210, 218, 221 కింద నౌగామ్ పోలీస్ స్టేషన్ లో అతన్ని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ఒక ప్రత్యేక క్రమంలో బుద్గామ్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ గౌహర్ అహ్మద్ ఖాన్ను తక్షణమే సస్పెండ్ చేశారు. అతని ప్రవర్తనపై విచారణ పెండింగ్లో ఉందని పేర్కొంది. సస్పెన్షన్ వ్యవధిలో అధికారులు జోనల్ పోలీస్ హెడ్క్వార్టర్స్, కాశ్మీర్కు అటాచ్ అవుతారని హోంశాఖ ఆదేశించింది.



# చేతులెత్తి మొక్కుతున్నా ఆశీర్వదించండి

- ఉమ్మడి రాష్ట్రంలో రూ.500..నేడు రూ.4,016
- తొమ్మిదేండ్లలో ఎనిమిదింతలు పెరుగుదల
- ఏడాదికి పది వేల డాక్టర్లను తయారు చేస్తున్నాం
- తెలంగాణ శత్రువు కిరణ్‌కుమార్‌రెడ్డి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- అర్హులందరికీ పింఛన్ : ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,అక్టోబర్ 1, (మనం న్యూస్): చేతులెత్తి మొక్కుతున్నా. ఈ సారి కూడా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి మూడో సారి కేసీఆర్‌ను సీఎం చెద్దామంటూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డిలతో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు రూ.4016 పింఛన్ ఇవ్వడం లేదని, పార్లమెంట్ సాక్షిగా బిజేపి ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. బిజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.1000





కి మించి పెన్షన్లు ఇవ్వడం లేదని అది కూడా పర్సంటేజీల ప్రకారం తక్కువ మందికే ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల మందికి, ఒక్క హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 11,800 మంది దివ్యాంగులకు నెలకు రూ.4016 చొప్పున సుమారు రూ.5 కోట్లు ఒక్క హుస్నాబాద్‌కే వస్తున్నాయంటే ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు రూ.500 పింఛన్ ఇస్తే కేసీఆర్ సీఎం అయ్యాక రూ.1516 తర్వాత రూ.2016 ఇటీవల దివ్యాంగులకు రూ. 4016లు చేసాడని ఆయన కొనియాడారు. గడిచిన ప్రభుత్వాల హయంలో వివక్షకు గురైన వికలాంగులకు తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవంతో, ఆత్మనిబ్బరంతో ఉండే విధంగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి పథకాలలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించడం జరిగిందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ చొరవతోనే గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5 శాతం కేటాయించడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మీ ప్రాంత ప్రజలు చీకటిలో ఉంటరాని నాడు కిరణ్‌కుమార్ రెడ్డి ఎద్దేవా చేసారని ఆయన గుర్తు చేసారు. కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారని కానీ నేడు 25 వేల మెగావాట్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ తెలంగాణలో 24 గంటల కరెంటును ప్రజలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కట్టి 8 టిఎమ్‌సిలు నీళ్ల ఉండేటట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కృషి చేసారని ఆయన కొనియాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో వైద్యులు లేక ఇబ్బందులు పడేవారని నేడు తెలంగాణలో ఏడాదికి 10 వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలివడం, రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆనంతరం రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్లు పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఉమ్మడి రాష్ట్రంలో చాలి చా





లని పెన్షన్లు, ఏదైనా సందర్భం ఉంటే తప్ప ఇవ్వని పరికరాలు కానీ మన ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ సీఎం అయ్యాక వికలాంగులను తల ఎత్తుకుని జీవనం సాగేటట్లు చేసి బ్రతుకు మీద ఆశ కల్పించారన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఒక్క దివ్యంగుల పెన్షనులకే రూ.10,310 కోటకుపైగా ఖర్చు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యానారాయణ గౌడ్, హన్మకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, వికలాంగుల నాయకులు శీలం రాజిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పద్మ, సంపత్, శ్రీనివాస్, సత్యం, వెంకటేశ్, సరిత, నవీన్, తదితరులున్నారు.

### అర్హులందరికీ పింఛన్

### ఎమ్మెల్యే సతీశ్ కుమార్

హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులందరికీ పింఛన్ వచ్చేలా కృషి చేస్తానాని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో వికలాంగుల సంఖ్య ఎక్కువగా ఉందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేస్తున్నాని ఆయన అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉన్నా ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా సదరం క్యాంపులు నిర్వహించి అర్హులందరికీ వికలాంగులకు సర్టిఫికేట్లు వచ్చేలా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని క్యాంపులు నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు ప్రతినిత్యం అండగా ఉంటున్నానని ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి ఆహ్వానించడం పట్ల వికలాంగులకు, లబ్ధిదారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో మీ బిడ్డను అయిన నన్ను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

# నిరుద్యోగులను మోసం చేసిండు

- యువత జీవితాలతో చెలగాటమాడొద్దు
- గ్రూప్ 1 రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యమే
- కోటీశ్వరులకు దళితబంధు ఎందుకు
- ప్రశ్నించే గొంతుకనే ప్రజలు గెలిపించాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



హుస్నాబాద్, అక్టోబర్ 1, (మనం న్యూస్): నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానాని చెప్పిన సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేసిండని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. స్థానిక పట్టణ కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఆయన మీడియా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు రాజకీయ వేడి పెరుగుతుందన్నారు. పాలమూరు, నిజామాబాద్‌లో మోడీ సభలు, కాంగ్రెస్ సభలతో ఎన్నికలకు సమయం అసన్నమైనట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రజా సేవకులు కనమరుగువుతున్నారని కోటీశ్వరులు, రియల్టర్లు ప్రజాప్రతినిధులు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వామపక్షాలు బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటాయి కాబట్టి ప్రజలే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం ధరల పెంపుతో సామాన్యుల నడ్డీ విరుస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేతకు గురిచేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ అందజేస్తానాని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు డబుల్ బెడ్‌రూమ్‌లు బంద్ చేసి గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని ఎద్దేవా చేసారు. అక్కనపేట మండలంలోని ఓ గ్రామంలో 225 మంది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకుంటే అందులో కేవలం 23 మందికి మాత్రమే ఇచ్చారని అందులోనూ అర్హులందరూ బీఆర్ఎస్ నాయకులేనని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందజేయాలని ఆయన డిమాండ్ చేసారు. కోటీశ్వరులకు దళితబంధు ఎందుకు అంటూ ఆయన ప్రశ్నించారు. 2014 లో కేసీఆర్ సీఎం అయ్యాక పేదలందరికి 125 చ.గ.స్థలం అందజేస్తానాని చెప్పిన ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కూడా పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షాల పోరాటంతోనే గత జూన్ చివరలో దరఖాస్తులకు ప్రభుత్వం ఆహ్వానం పలికిందని, తీసుకున్న దరఖాస్తుల విచారణ కూడా పూర్తి అయ్యిందన్నారు. కానీ ఇంత వరకు కూడా పట్టాలు ఇవ్వకపోవడం బాధకరమన్నారు. సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చెందినవారికే మాత్రమే ఇవ్వాలని ఆయన కోరారు. ఉన్నోడికి డబుల్ బెడ్‌రూమ్ అందజేస్తే అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాలలో రాజకీయ నాయకుల జోక్యం ఉండొద్దు అన్నారు. కేవలం కలెక్టర్, గ్రామ సభలు పెట్టిన తర్వాతనే అర్హులను గుర్తించాలని ఆయన కోరారు. ప్రశ్నించే గొంతుకను మాత్రమే ప్రజలు ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఓటు ఎంతో పవిత్రమైనదని ఓటు మన జీవితం బలపరిచేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. గ్రూపు 1 రద్దు ప్రభుత్వ తప్పిదమేనని ఆయన మండిపడ్డారు. యువత జీవితాలతో బీఆర్ఎస్ చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. నియామకాల విషయంలో దగా పడుతున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం యువతకు శాపంగా మారిందన్నారు. గతంలో పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్ 1 పరీక్ష రద్దు చేసారు. ఈ సారైనా ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తుందనుకుంటే అదే నిర్లక్ష్యం వ్యవహరించిందని ఆయన మండిపడ్డారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, యెడల వనేష్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుట్ల శంకర్, భారత జాతీయ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అయిలేని సంజీవరెడ్డి, నియోజకవర్గం నాయకులు సత్యనారాయణ, అయిలేని మల్లారెడ్డి, పుదరి రఘుపతి, ఇంద్రాల మల్లయ్య, మౌటం బాలయ్య, జనగాం రాజుకుమార్, నేలవేని స్వప్న, తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ పేద ప్రజలకు పెన్నిధిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నిలుస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల బర్రెంకల లక్ష్మి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి ఆదివారం బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రెంకల స్వామి, ఉపాధ్యక్షులు జహంగీర్, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు చిక్కుడు గోపాల్, బూత్ అధ్యక్షులు దూలం నర్సా గౌడ్, యూత్ అధ్యక్షులు బోయిన స్వామి,నర్సింలు, కర్నాకర్, రాయమల్లు లచ్చాగౌడ్, యాదయ్య, భాస్కర్, తుక్కాపూర్ గ్రామ సోషల్ మీడియా చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకై జర్నలిస్టుల నిరాహార దీక్ష

చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై చేర్యాల కొమురవెల్లి మధ్దూరు, దూల్మిట్ట మండలాల జర్నలిస్టులు ఆదివారం చేర్యాలలో కొనసాగుతున్న నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నేటికి డివిజన్ సాధన నిరాహార దీక్ష 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాలుగు మండలాల జర్నలిస్టులు రెవెన్యూ డివిజన్ సాధన కొరకై నిరాహార దీక్షలో పాల్గొని వారి మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవాలో ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్



చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్: చేర్యాల పట్టణంలోని 12 వయ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. శానిటేషన్ ప్రోగ్రామ్‌లో అన్ని వార్డుల్లో గంటసేపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రజలు, నాయకులు శానిటేషన్ సిబ్బంది అన్ని వార్డుల్లో పరిశుభ్రం చేశారు. ఏక్ గంట ఏక్ తారీక్ ఏక్ సాత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అంకుగారి స్వరూపా రాణి, కమీషనర్ రాజేంద్ర కుమార్, మేనేజర్ ప్రభాకర్, వైస్ చైర్మన్ నిమ్మ రాజు కుమార్‌రెడ్డి, ఆడెపు నరేందర్, ఆట కనకవ్వ, తుమ్మపల్లి లీల, ముత్యాల తార, పచ్చిమడ్ల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి



కొండపాక, అక్టోబర్ 01, మనం న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ భారత్ కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లిలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛ తాహి భారత్ కార్యక్రమంలో భాగంగా రవీంద్రనగర్, లకుడారం, దుద్దెడ, కుకునూరుపల్లి, కొండపాక, బందారం గ్రామాల్లో ఆదివారం శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ పొల్కంపల్లి నరేందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రుషి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ



కొండపాక, అక్టోబర్ 01, మనం న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అరేందర్, స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, పిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ పొల్కంపల్లి నరేందర్, ఎంపిటిసి సభ్యులు భూములు గౌడ్, మాజీ ఎంపిటిసిలు కనకయ్య, మహేందర్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు సుదర్శన చారి, కుకునూరుపల్లి గ్రామాధ్యక్షులు సిర్జో నర్సింహాచారి, కొక్కొండ లక్ష్మణ్‌చారి, కోల రవిందర్ ఉన్నారు.

## రైతులు విత్తనాలు ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలి

- ఏకలవ్య సిఈఓ మధుకర్



తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్: రైతులు తమకు కావాల్సిన వ్యవసాయ విత్తనాలను తామే ఉత్పత్తి చేసుకనే స్థాయికి ఎదగాలని ఏకలవ్య ఫౌండేషన్ సిఈఓ మధుకర్ పిలుపునిచ్చారు. తొగుట మండలం వెంకట్రావుపేటలో ఆదివారం తొగుట రైతు ఉత్పత్తిదారుల సంస్థ మహాసభ సమావేశాన్ని చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన రైతు శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యత్వం పెంచుకొని ముందుకు సాగాలన్నారు. రైతులు పండించిన పంటలను వారే స్వయంగా మార్కెటింగ్ చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. 24 గంటల కరెంటు, సాగునీటి కల్పన, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో రైతుల దశ మారిందన్నారు. సంస్థ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ రైతులు స్వయం సమృద్ధి కోసం సంస్థ కృషి చేయడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, గ్రామ ఏఈఓ నవీన్ కుమార్, ఏకలవ్య ట్రస్టీ తిరుపతి గాంధారి యాదవరెడ్డి, రైతుబంధు గ్రామాధ్యక్షులు బండారు స్వామి గౌడ్, ఆత్మ, మార్కెట్ కమిటీ సొసైటీ డైరెక్టర్లు సుతారి రాములు, ఈదురుగల్ల పర్శరాములుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో కొనుగోలు చేసిన లడ్డు గ్రామస్తులకు పంపిణీ



కొమురవెల్లి, అక్టోబర్ 01, మనం న్యూస్: మండలంలోని కిష్టంపేట గ్రామంలో వినాయక లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకొని కిష్టంపేట గ్రామస్తులకు ఆదివారం బిఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగు రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ గణేష్ నగర్‌లో వినాయక మండపం వద్ద 67 వేలకు లడ్డును వేలంపాటలో కైవసం చేసుకొని తన గ్రామస్తులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఇంటికి లడ్డు ప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమనపల్లి కరుణాకర్, బొంగు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గవ్యాప్తంగా సత్యాగ్రహ దీక్ష

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామాల్లో ఎటు చూసినా విచ్చలవిడిగా బెల్టుషాపులు తెరిచి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు ఛిద్రం చేస్తున్న సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనను నిరసిస్తూ గాంధీ జయంతి సందర్భంగా నేడు దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇదేనా సీఎం కేసీఆర్ చెప్పిన బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. ప్రజల బతుకులను మద్యం మత్తులో చిత్తు చేస్తున్న గులాబీ చీడను వదిలించడానికి గాంధీజీ పోరాట స్ఫూర్తితో గాంధీ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నా మన్నారు. కావున గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున హాజరై దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్: చేర్యాల మండలంలోని గుర్జకుంట, వేచరేణి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గుర్జకుంట గ్రామంలో సర్పంచ్ పుర్మ మమత రామ్‌రెడ్డి, సుక్కారెడ్డి గ్రామా అధ్యక్షులు బొమ్మగోని బాలరాజు గౌడ్, సోషల్ మీడియా మెరుగు తిరుపతి, విద్యార్థి విభాగం గ్రామాధ్యక్షులు దర్శనం సురేందర్, గ్రామ యువజన అధ్యక్షులు కరుణాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వేచరేణిలో రూ.10 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. వాగు బ్రిడ్జి నిర్మాణానికి రూ. 1.96 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పట్లూరులో స్వచతా హీ సేవ



మర్పల్లి, అక్టోబర్ 01, మనం న్యూస్: మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో సర్పంచ్ ఇందిర అశోక్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా ర్యాలీ నిర్వహించారు శ్ర మాదానం చేయడం జరిగింది సర్పంచ్ ఇందిర అశోక్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు ఏ ర్పాటు తో పాటు పరిశుద్ధ కార్మికులను నియమించి ప్రతి గ్రామం ప రిశుభ్రంగా తీర్చి దిద్దడం జరుగుతుంది. అదేవిదంగా డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేసి అంటూ రోగాలు నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడడం జరుగుతుంది అని చెప్పారు గ్రామంలో రోజు చెత్త ట్రాక్టర్ తిరగడం వలన నేడు చెత్త రహిత గ్రామంగా రూపొం దుతుందన్నారు నేటి శ్రమాధానం కార్యక్రమం లో ఎంపిడిఓ రాజమ ల్లయ్య, ఏపీఎం పోచయ్య, టిఎ విష్ణు, ఐకేపీ సిబ్బంది బ్యాగారి గో పాల్, సునీత, సుజాత, వార్డ్ మెంబర్స్ సుకెందర్ సునీల్, బాలేష్, నాయకులు అరుణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఈ సేవలో పాల్గొన్న ఎంపీడీవో



బషీరాబాద్, అక్టోబర్ 01, మనం న్యూస్: బషీరాబాద్ మండ లంలో ఆదివారం రోజు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీతో బషీరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్లో శ్రమదాన మానవహారం కార్యక్రమం పాఠశాల గ్రౌండ్లో ఎంపీడీవో రమేష్, ఏపీ వో పద్మారావు, శ్రావణ్ కుమార్, నరేష్ చౌహన్, నర్సింలు, ఎన్ ఆర్ జిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, మహిళలు యువకులు, కలి సి పాఠశాల ఆవరణలో గడ్డిని తొలగించి ట్రాక్టర్లో వేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బషీరాబాద్, అక్టోబర్ 01, మనం న్యూస్: రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బషీరాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బషీరా బాద్ మండల్ ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, ఎంపీటీ సీ రేఖ పవన్ ఠాకూర్, ఎంపిటిసి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్, సాయిలు గౌడ్, తాహెర్ బోండా, బిఆర్ ఎస్ పార్టీ యువకులు, కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మా నించి, వారి ఫోటో ఫ్రేమ్ అందించడం జరిగింది, కేక్ కట్ చేసి తిని పించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు కన్నా క్లీన్ ఇండియా నెరవేరుద్దాం



యాలాల్, అక్టోబర్ 01, మనం న్యూస్ :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం యాలాల మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వ హించారు. ఒక గంట శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సర్పంచ్ సిద్రాల సులోచన సూచించారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ స్వచ్ఛతా ప్రచారంలో పాలుపంచు కోవాలని ఉద్బోధిస్తూ, ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లడం మహా త్మా గాంధీ కలలుగన్న క్లీన్ ఇండియాను నెరవేర్చడానికి ఒక పెద్ద ముందడుగు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచా యతీ సెక్రటరీ, గ్రామ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు అలాగే జుంటుపల్లి గ్రామంలో వెంకట్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలోని శ్రమదానం చేయడం జరిగింది.

## పండుగల సాయన్న, కృష్ణ స్వామిల విగ్రహాల ఆవిష్కరణ



పరిగి, అక్టోబర్ 01, మనం న్యూస్ పరిగి పట్టణంలో పండగల సాయన్న కొరివి కృష్ణస్వామి ముదిరాజుల విగ్రహాలనుతెలంగాణ ముదిరాజ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హా జరై విగ్రహాల ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ బాబు బిత్తిరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

- రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించకుంటే బ్రతుకు భారం అంటున్న రియల్టర్లు
- భారీగా హాజరైన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

తాండూర్ టౌన్ నవంబర్ 01, ( మనం న్యూస్): తాండూర్ పట్ట ణంలోని చెన్గేస్పూర్ రోడ్డు మార్గంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో ఘనంగా రియల్ టర్ల సన్నాహక సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం రియల్ ఎస్టేట్ వ్యాపార పెద్దలైన అబ్దుల్లా, శంకర్ యాదవ్, సెల్లు, తా హెయిర్ కురేసి, గౌరీ రాములు, యాసీన్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిం ది. ఇట్టి సమావేశంలో గత సంవత్సరము నుండి రియల్ ఎస్టేట్ వ్యాపా రులు ఎదుర్కొంటున్న సమస్యలు, మరియు వాటి పరిష్కార మార్గాల గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియే షన్ సభ్యులు మాట్లాడుతూ గ త సంవత్సర కాలం నుండి రి జిస్ట్రేషన్లు ఆగిపోవడం వల్ల తా ము ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని, భూ యజ మానుల నుండి మరియు తమ వద్ద ప్లాట్లు కొనుగోలు చేసిన వారి నుండి రిజిస్ట్రేషన్ల ప్రక్రి యఆగిపోవడం వల్ల తాము వా రికి సకాలంలో డబ్బులు చెల్లిం చ లేకపోవడంవల్ల, ప్లాట్లు కొ న్నవారికి రిజిస్ట్రే షన్లు చేయిం చ లేకపోవడం వల్ల తాము ఎ వరికి కూడా న్యాయం చేయలేక ఎన్నో ఇబ్బంది లకు గురై బ్రతుకు భా రంగా మారిపోయిందని వారు పేర్కొన్నారు. ఇకనైనా తాండూర్ శాసన





సభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి మరియు మంత్రివర్యులు మహేందర్ రెడ్డి మా యొక్క బాధలను అర్థం చేసుకొని అతి త్వరలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యే విధంగా చొరవ తీసుకొని, తాండూర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్ర మంలో తాండూర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వివిధ పార్టీల కౌన్సిలర్లు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలనలో కన్నీళ్లు మన పాలనలో సాగు, తాగునీళ్లు

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, అక్టోబర్ 01, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భార త రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆ నంద్ సమక్షంలో ఆదివారం నాడు ధారూర్ మండల పరిధిలోని ధారూ ర్, స్టేషన్ ధారూర్,దోర్నాల్, మున్నూరుసోమారం,జీడిగడ్డ తండా గ్రామా ల నుండి మాజీ ఎంపీటీసీ దస్తయ్య,రాములు నాయక్, బావుసింగ్ తోట నర్సిములు, రాములు, శ్రీనివాస్, గోపాల్, ఎల్లయ్య, అనంతయ్య, పాం డు, బబ్లు, వీరు, శ్రీను, లోకేష్, నవీన్, వినోద్, రమేష్, కృష్ణ,హుస్సేన్ వారి అనుచరులు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి 140మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మండల సీనియర్



నాయకులు మండల మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రుద్రారం వెంకటయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజగుప్త, మండల రైతు సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, మండల యువజన విభాగం అధ్యక్షులు జై పాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,కన్నె బిచ్చయ్య, బాలు నాయక్, నగేష్ గౌడ్, ప్రజాప్ర తినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- తాండూరు డిఎస్పి శేఖర్ గౌడ్



తాండూరు, అక్టోబర్ 01, మనం న్యూస్ : ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్ పిలుపు నిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఇ తరులకు ప్రాణదాతలుగా మారాలని తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ పే ర్కొన్నారు . ప్రతి ఎట్లా మాదిరిగానే తాండూరు ఆర్యవైశ్య యువజన సం ఘం, అఖిల భారత మార్వాడి యువమంచ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పా టు చేశారు. ఇందులో భాగంగా ఆదివారం తాండూరు డీఎస్పీ కార్యాల యం నుంచి అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా డీఎస్పీ శేఖర్ గౌడ్ జెండా ఊపీ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డీఎ స్పీ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి ఎట్లా ఆర్యవైశ్య యువజన సంఘం, మార్వాడి యువంచ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వ హించడం అభినందనీయమన్నారు.అనంతరం సంఘాల ప్రతినిధులు రక్త దానం ప్రాధాన్యత వివరిస్తూ ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ కొనసాగిం చారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా రక్తదానం శిఖరం ఏ ర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, రక్తాన్ని దానం చేయడం వల్ల ప్రాణా ప్రాయ స్థితిలో ఉన్న వారిని రక్షించినవారవుతారన్నారు. రక్తం ఉత్పత్తి చే సే వస్తువు కాదు కాబట్టి, ఇది కేవలం మానవ మాత్రులకు మాత్రమే సా. ధ్యమయ్యే అరుదైన వరమన్నారు.రక్తదానం ప్రాణాదానంతో సమానమ న్నారు. స్వచ్ఛంద రక్తదానం చేయటం అనేది ప్రతి ఒక్కరూ సేవగా కా కుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. రక్తదాన ఆవశ్యకతను తప్పనిస రిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. రక్తదా నంపై చాలా మందికి అవగాహన లేకపోవటం వల్ల ఎన్నో ప్రాణాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందన్నారు. యువత రక్తదానం విషయం లోగాని, ప్రజలకు ఉన్న అపోహలు తొలగించడంలో చురుకైన పాత్ర పో షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# 5న జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- మండల పార్టీ అధ్యకుడు సుందరి అనిల్

కోటపల్లి, అక్టోబర్ 01, (మనం న్యూస్): వికారాబాద్ పట్టణంలో ఈనెల 5 న పలు అభివృద్ధి కార్య కార్యక్రమాల ప్రారంభోత్సవానికి రాను న్నారని ఈ సందర్భంగ నిర్వహించనున్న బహిరంగ సభను విజయవం తం చేయాలనిమండల పార్టీ అధ్యక్షులు అనిల్ తెలిపారు. వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశానుసారం ఆది వారం మండల పరిధిలోని కరీంపూర్ గేట్ వద్ద పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా పార్టీ అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ ఈనెల 5న వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్లో నిర్వహించే సమావేశానికి ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ హాజరు కానున్నారని, ఈ సభకు ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తు న హాజరు పరచాలని మండల పార్టీ అధ్యక్షులు సమావేశానికి హాజరైన పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలను పెద్ద ఎత్తున తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పిఎ సిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, రైతుబంధు అ ధ్యక్షులు సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దశరథ 12 గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్లు పాల్గొన్నారు.

# వైశ్యుల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకువెళ్తా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
- వైశ్య జాతి కోసం ఐక్యతగా పోరాడుదాం
- వైశ్య కార్పొరేషన్,కమిషన్ ఏర్పాటు చేయాలి
- ఆత్మ గౌరవ భవనం పై కమిటీ వేయాలి: చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త

ఎల్బీనగర్ అక్టోబర్ 01, (మనం న్యూస్): వైశ్యులు డిమాండ్లను సీ ఎం దృష్టికి తీసుకు వెళ్లి , వారికి అండగా ఉంటా అని ఎల్బీనగర్ ఎమ్మె ల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.ఆదివారం సరూర్ నగర్ స్టేడియం లో వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో వైశ్యు ల ఆత్మగౌరవం -హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన' వైశ్య గర్జన కార్య క్రమంకు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరు అయ్యారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కూడా ఎంతో మంది ఆర్యవైశ్యులు అండగా ఉన్నారని గుర్తుకు చేశారు. ఎల్బీనగర్ ని యోజకవర్గంలో కార్పొరేటర్లుగా వైశ్యులకు కొన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు.నియోజక వర్గంలో ఇప్పటికే 11 కేటాయించామని, మరికొన్ని కే టాయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయంగా కూడా ఎల్బీనగర్లో భవిష్య త్తులో సీట్లు కేటాయిస్తము అని అన్నారు. అనంతరం కాచం సత్యనారా యణ గుప్త మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైశ్య జాతి కోసం ఐక్య తగా పోరాడుదాం అని, ఉప్పల్ బాగాయత్ లో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమి పై కమిటీ వేసి అధికారిని నియమించాలని వైశ్య వికా స వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ, వైశ్య జాతి కోసం కంకణ బద్ధులై పని చేస్తాం అని, ఏ పార్టీ కో ,సంగానికో వ్యతిరేఖం కాదు అని అన్నారు. రాజకీయంగా మనం ఎక్కడున్నారో ఆలోచించాలి అని, గతంలో 15 మం ది ఎమ్మెల్యే లు ఉన్నారు అని అన్నారు. కుల గనన చేయాల్సిన పని ఆర్య వైశ్య మహా సభ పై ఉంది అన్నారు. వైశ్య గర్జన సభ చిలికల కోసం ఆర్య వైశ్య మహా సభ ఎంతో ప్రయత్నం చేసింది అని అన్నారు. పదవులు అ నుభవించి, సన్మానాలు పొంది పదవి విరమణ తర్వాత దొంగ దీక్షలు చేస్తున్నారు అని అన్నారు. జాతిని కించ పరిస్తే ఖబర్దార్ అని హెచ్చ రిం



చారు. పేద వైశ్యలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు కేటాయించాలి అని అన్నారు.

డిమాండ్లు

1. వైశ్య కమిషన్ను స్థాపించాలి.
2. జనాభా దామశా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలి.
3.వైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి.
4. ఈ డబ్లు ఎస్ లో వర్గీకరణ తేవాలి.
5.విదేశీ విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడుపాటు అందించాలి.
6.వైశ్య బందును ప్రారంభించాలి.
7.సమగ్ర కుటుంబ సర్వే నివేదికలో అగ్ర వర్ణాల వివరాలు, జన సంఖ్య , గణాంకాలు ప్రకటించాలి.
8.వైశ్య ఇండియన్ ఛాంబర్ ఆఫ్ అండ్ ఇండస్ట్రీ ఏర్పాటు కు ఆర్థిక చట్ట పరమైన వెసులు బాటు కల్పించాలి.
9. రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రియల్ కారిడార్లలో వైశ్య పారిశ్రామిక వేత్తలకు 25 శాతం కేటాయించాలి.
10. వైశ్య ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం ఉమెన్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ. వైశ్య వికాస వేదిక ప్రధాన కార్యదర్శి నంగునూరు రమేష్. కోశాధికారి కండె రామ్ నరేష్. గౌరవ సలహా దారులు బుక్క ఈశ్వరయ్య. కోదుమూరి దయాకర్ రావు. కాచము సుష్మ, కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా. కల్వ సుజాత, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



కోడంగల్ అక్టోబర్ 01, మనం న్యూస్: కోడంగల్ మున్సి పాలిటీ పరిధిలోని మూడవ వార్డు లో కాంగ్రెస్ పార్టీ గ్రామ క మిటీ అధ్యక్షుడు గోపాల్ మాతృమూర్తి దేవిలీ బాయి ఆదివా రం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టిపిసిసి మెంబర్ యూసుఫ్, మరియు వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ లు వెళ్ళి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యు లను పరామర్శించారు. మృతురాలి కుమారుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడుగా గోపాల్ కొనసాగుతుండగా, మరోకుమా రుడు చంద్ర్య నాయక్ గతంలో ఉపసర్పంచ్గా బాధ్యతలు నిర్వహించారు.

## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై క్విజ్ పోటీలు



కోడంగల్, అక్టోబర్ 01, మనం న్యూస్: మహమ్మద్ ప్రవ క్త జీవిత చరిత్ర మరియు నాతే షరీఫ్ అంశాలపై కోడంగల్ ప ట్టణంలోని మక్కామసీద్ లో మసీదు కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ఆదివారం రోజు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీ య, తృతీయ స్థానాల్లో బహుమతులు అందజేశారు. ఈకార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్, మసీదు కమిటీ స భ్యులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



కోస్గి, అక్టోబర్ 01, (మనం న్యూస్): కొడంగల్ ఎమ్మె ల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదివారం కోస్గి మండలం సర్జఖాన్ పేట్ గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామంలోని మినీ బస్టాండ్, నాచారం రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం లో మండపం, కాబ్రాస్తాన్ ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి, దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్ర తినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

లింగాల ఘనపురం, అక్టోబర్ 01, మనం న్యూస్ : మండ ల కేంద్రంలో మల్లన్న గుడి ఆవరణం వద్ద కల్లు గీత కార్మిక యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను, యువజన సంఘం అధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా ఎడ్ల యాకూబ్, గౌరవ అధ్యక్షులు ఎడ్ల రాజు, ఉ పాధ్యక్షులుగా వద్ది కుమార్, కార్యదర్శి బోయిని వెంకటేష్ (గ డ్డం), కమిటి మెంబర్స్ ఆకుల నాగరాజు, బోయిని అశోక్ ల ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిని సు రేష్, బెజ్జం అశోక్, రాగుల వెంకటేష్, బెజ్జం మహేష్, బెజ్జం మల్లికార్జున్, ఎడ్ల వసంత్ కుమార్, బోయిని అయోధ్య సాయి, బెజ్జం చిన్న ఆంజనేయులు, బోయిని జంపయ్య, ఎడ్ల తిరు పతి, పులకరం యకయ్య, బోయిని శివకష్ణ, జుట్టుయాకేష్, బె జ్జం కష్ణ, రాగుల యాదగిరి, అన్నపు రమేష్, బోయిని యాక య్య, ఎడ్ల కిషన్, బోయిని మహేష్, గంగాదేవి గణేష్, బోయి ని మహేష్, ఎడ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన నేత కేసీఆర్

- ఆకలి దారిద్ర్యాన్ని లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- బిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో నెం.1
- ఆధ్యాత్మికతను నిలబెట్టిన గొప్పతనం పురోహిత సమాజానిదే
- బ్రాహ్మణ నిర్మాణానికి భూమి ఇచ్చిన దాత డా. రామయ్యకు కృతజ్ఞతలు
- నూతన భవన ప్రారంభోత్సవ సభలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిలు





సూర్యాపేట, అక్టోబర్ 01. మనం ప్రతినిధి: రాష్ట్రంలో బ్రాహ్మణుల కష్టాలను గుర్తించి వారి అభివృద్ధి కోసం అనేక సదుపాయాలను అందిస్తు వస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆరేనని దేవాదయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లి పరిధిలో తన ఉదార స్వభావంతో బ్రహ్మణ అభివద్ధి కోసం ప్రముఖ వైద్యులు డా. రామయ్య తన స్వంత భూమిలో ఒక ఎకరాన్ని బ్రహ్మణ సదనం నిర్మాణం కోసం ఇవ్వడంతో, ప్రభుత్వం రూ. 2.50 కోట్లతో నిర్మించిన విప్రహిత బ్రహ్మణ సదనం భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని, అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన జీవన భృతిని అందజేసి, వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రూ. 12 వందల కోట్లు నిధులను మంజురు చేసి యాదాద్రి దేవాస్థానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. బ్రహ్మణ పరిషత్‌కు రూ. 250 కోట్లతో ఏర్పాటు చేసి బ్రహ్మణ సమాజాన్ని అన్ని రంగాలలో మెరుగైన సేవలు అందించామని అన్నారు. అనంతరం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ. విదేశాలలో చదువుతున్న బ్రహ్మణుల పిల్లలకు రూ. 20 లక్షల చోప్పున ఆర్థికసాయం, అర్చకులకు రూ. 10వేలను జీవన భృతిని కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బ్రాహ్మణుల పట్ల ఎంత గొప్ప ప్రేమో దీనికి నిదర్శమని అన్నారు. దేశంలోనే తొలి బ్రహ్మణ సదనభవనాన్ని గోపన పల్లిలో నిర్మితమవగా, ఆ తర్వాతి స్థానం సూర్యాపేటకు దక్కుతుందని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బ్రహ్మణులకు ఏటువంటి సదనాలు లేవని పేర్కొన్నారు. 2014 ముందు రాష్ట్రంలో ఆకలి కేకలతో అల్లాడుతుండేదని, రాష్ట్రం ఏర్పాటు తర్వాత సిఎం కేసిఆర్ ఆకలి కేకలను పారద్రోలారని, దేశంలో 35 శాతం జనాభా ఒక పూట తిండికి పరిమితమై, మరోపూట పస్తులుంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో కేసిఆర్ పాలనలో రెండుపూటల లభిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో తలసరి ఆధాయంతో పాటు, విద్యుత్ వినియోగంలో సైతం దేశంలోనే తెలంగాణ నెం. 1 అని పేర్కొన్నారు. ఒక్క రూపాయికోసమే ధర్నాలకు పాల్పడుతున్న నేటి సమాజంలో తోటి వారికి ఎంతో విలువైన భూమిని సదనానికి ఇవ్వడం నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయాన్ని మంత్రులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ. 5 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్వంతంగా రూ. 40 లక్షలను అభివృద్ధి పనులకు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, బ్రహ్మణ పరిషత్ చైర్మన్ కెవి రమణాచారి, ఆ సంఘం సభ్యులు వేణుగోపాల చారి, వైస్ చైర్మన్ నరసింహరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం: కలెక్టర్



సూర్యాపేట, అక్టోబర్ 01. మనం ప్రతినిధి: ఓటు ఎంతో విలువైనదని, అది ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటిదని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంచి సమాజ నిర్మాణానికి ఓటు ఎంతో ఉపయోగ పడుతుందని, రాజకీయ నాయకులు పెట్టె ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా ఎవరి నచ్చిన అభ్యర్థిని వారు ఎన్నుకునే స్వేచ్ఛ ఓటరు కు ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమతమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో మొత్తం 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిల్లో వృద్ధులకు ర్యాంపులు, వీల్ చైర్‌లు వంటివి ఏర్పాటు చేశామన్నారు. తల్లి దండ్రుల వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై ఓయో వృద్ధులు అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయో వృద్ధులకు ప్రత్యేకంగా వైద్య సేవలను అందించనున్నారని, ఈ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలని తెలిపారు. వృద్ధులకు వచ్చే సమస్యపై మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ఆర్డీఓలు, జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ అధికారి కలెక్టర్ ద్వారా పరిష్కారం పొందవచ్చునని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందే వరకు జలసాధన ఉద్యమం చేపట్టి, అందరిని కాపాడిన బుచ్చర్ల సత్యనారాయణను డిస్ట్రిక్ట్ ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా, డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఐకాన్‌గా నేషనల్ వాలీబాల్ ప్లేయర్ చండా సుధాకర్‌రెడ్డిలను నియమించినట్లు ప్రకటించారు. వయోవృద్ధులకు లాంగ్‌లైఫ్ ఇన్సురెన్స్ ఉండేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కలెక్టర్ వెంకట్రావ్‌ను ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్ సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్‌కూమార్, డిఈఓ ఆశోక్, ఎంపిడిఓ శ్రీనివాస్, వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రరెడ్డి, విద్యాసాగర్, డిడబ్ల్యుఓ జ్యోతి పద్మా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రా పద్దతిలో 804 మంది లబ్ధిదారుల ఎంపిక: మంత్రి



సూర్యాపేట, అక్టోబర్ 01. మనం ప్రతినిధి : రెండుపడకల గదుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టామని, డ్రా పద్దతిలో రెండో విడుతలో భాగంగా 804 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌తో కలిసి చిన్నారులతో లాటరీలను తీయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. లాట రీలో ఇళ్లు రాని వారు నిరశ చెందవద్దని, త్వరలోనే మిగిలిన వారికి అందిస్తామని హామి ఇచ్చారు. పట్టణానికి ఇప్పటి వరకు రూ. 14 వందల కోట్లు తెచ్చి ఎన్నో రంగాలలో అభివృద్ధి చేశామని, నెలకు వివిధ పెన్షన్స్ రూపంలో దాదాపు రూ. 3.70 కోట్లుఅందిస్తున్నామని, జిల్లాలో 3 వేల మందికి గృహలక్ష్మీ పథకం అమలు చేశామని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్, అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్‌డీఓ వీరబ్రహ్మచారి, డీఎస్పీ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

తిరుమలగిరి, అక్టోబర్01(మనం న్యూస్): ఈనెల 6,7,8 తేదిల్లో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎక్స్పను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాలు కోరారు. ఈసందర్భంగా తిరుమలగిరి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫోటో ఎక్స్పొ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులులాలు హాజరయ్యారు. ఆనంతరంవారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు ఫోటోగ్రఫీ గొప్పతనం వివరించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని కొత్తదనం నేర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి లాలు, జిల్లా ప్రచార కార్యదర్శి నగేష్, మండల అధ్యక్షుడు వేణు, ప్రధాన కార్యదర్శి నరేష కోశాధికారి శ్యామ్, ఉపాధ్యక్షులు సాయి, రమేష్, సీనియర్ ఫోటో గ్రాఫర్‌లు శ్రీనివాస్, కిష్టునాయక్, సుధీర్, బాస్కర్ గంగాధర్, పరుశరాం, అశోక్, రమేష్, అజ్జు, వెంకట్, సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, అక్టోబర్ 1, మనం న్యూస్: పారిశుధ్యంతోనే పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సందరయ్య నగర్‌లోని ముత్యాలమ్మ దేవస్థానంలో సతిసమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ దివస్, ఇండియన్ స్వచ్ఛత లీగ్, సఫాయి మిత్ర సుర్క్ష షివిర్ కార్యక్రమంలో భాగంగా వేస్ట్‌లు రీ ఆర్ట్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్యనికి పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. చెత్త సేకరణతో పాటు చెత్తను వినియోగించి సేంద్రియ ఎరువులు, ప్రత్యామ్నాయ ఉపయోగాలకు వినియోగిస్తున్నామన్నారు. పారిశుద్దం పెరుగుదలకు మున్సిపల్ సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. పారిశుద్ద్య కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారిశుద్ధ్యాన్ని ప్రభుత్వం మెరుగుపరుస్తుందన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్యంలో భాగంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యానాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రామాలయ నిర్మాణానికి విరాళం అందజేత

పెన్‌పహాడ్, అక్టోబర్ 01. (మనం న్యూస్) : మండల పరిధి లోని మాచారం గ్రామంలో నూతన నిర్మాణం చేపడుతున్న శ్రీసీ తారామచంద్ర స్వామి దేవస్థాన నిర్మాణానికి అదే గ్రామానికి చెం దిన దాతలు తమ వంతుగా ముదిరెడ్డి రంగారెడ్డి -లాలితమ్మ దంపతులు రూ. లక్ష రూపాయాలను ఆదివారం గ్రామ సర్పంచ్ ఆలయ చైర్మన్ బొల్లాక సైదమ్మ, బొబ్బయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె సైదులు, సందీప్, సోమయ్య, దేవయ్య, అం జయ్య, నవీన్, బొల్లాక్క కొమ్మయ్య, దేవయ్య, దుబాని ఉప్పల గణేష్, దేశగాని జానయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ



తిరుమలగిరి, అక్టోబర్ 01. మనం న్యూస్ : ఈనెల 6, 7, 8 తేదీలలో హైదారాబాద్‌లో జరుగబోయే ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫోటో, విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాలు కోరారు. ఆదివారం మండలకేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పెరుగుతున్న టెక్నాల జీతో పోటీపడుతూ ఫోటోగ్రఫర్లు కొత్తదనం నేర్చుకోవాలని, ఫోటోగ్రఫి అంటే చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకమని, అటువంటివృత్తిలో ఉంటున్న ప్రతి ఒక్కరు తమ వృత్తిని గౌరవించుకోవాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, కోశాధికారి లాలు, నాగేష్, వేణు, నరేష్, శ్యామ్, సాయి, రమేష్, శ్రీనివాస్, సుధీర్, భాస్కర్, గంగాధర్, పరుశరామ్, రమేష్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మార్కెట్ మాజీ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, అక్టోబర్ 01.(మనం న్యూస్) : మండల కేంద్రంలోని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, తునికి సాయిలు, మల్లెపాక వెంకన్న, గోపగాని వెంకన్నగౌడ్, మెగలగాని వంశీ, రవి, సుధాకర్, సాయి కిరణ్, ఎల్లయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలకు డెక్కన్ సిమెంట్స్ చేయూత



పాలకీడు, అక్టోబర్ 01, మనం న్యూస్ : మండల పరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం సామాజిక బాధ్యతతో మరోకసారి సమీప గ్రామాలైన రావిపహడ్, మహంకాళిగూడెం, శూన్యపహడ్ గ్రామాల ప్రజల సౌకర్యార్థం గ్రామపంచాయితీలకు బాడీ ఫీజర్ బాక్స్‌లను అందించారు. ఈ సందర్భంగా సంస్థవైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాస్‌రాజు, సీజీఎం. నాగమల్లేశ్వర్‌రావులు మాట్లాడుతూ గ్రామాల్లోని పేద కుటుంబాలలో చనిపోయిన వారి పార్థీవ దేహాన్ని, దహనం, ఖననం చేసే ప్రక్రియ వరకు వారి కుటుంబాలకు చివరిచూపు చూసుకునే సదుపాయం బాడీ ఫీజర్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి కృష్ణరెడ్డి, శ్వేతవిజయ్, వుద్యానాయక్, సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

### ఓఆర్ఆర్ చుట్టూ సైకిల్ ట్రాక్..

హైదరాబాద్, అక్టోబర్ 1 (మనం న్యూస్): 2040 కల్లా హైదరాబాద్‌ను కార్బన్ ఎమిషన్ ఫ్రీ సిటీగా మార్చడమే ధ్యేయమని మంత్రి కేటీఆర్ అన్నారు. ఓఆర్ఆర్ సర్వీసు రోడ్లపై ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ను ఆదివారం సాయంత్రం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం కొత్త ట్రాక్‌పై మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి సైకిల్ తొక్కారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆటలను ప్రమోట్ చేసేందుకు స్కేటింగ్ రింగ్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. గండిపేట చుట్టూ సైకిల్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. సైకిల్ ట్రాక్‌ను అందరూ ఉపయోగించు కోవాలని మంత్రి కోరారు. దాదాపు రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అవుటర్ చుట్టూ 23 కిలోమీటర్ల పరిధిలో సైకిల్ ట్రాక్ ఏర్పాటుకు పనులు జరగుతున్న సంగతి తెలిసిందే. తొలి విడతలో నానక్రామ్గూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు 8.5 కిలోమీటర్లు, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 14.5 కిలోమీటర్ల మేరకు ఈ సైకిల్ ట్రాక్ను నిర్మించారు. మొత్తం 23 కిలోమీటర్ల మేర సోలార్ ప్యానళ్లతో పైకప్పు ఏర్పాటు చేస్తున్నారు. దీని నుంచి 16 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయనున్నారు.

### ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు



తిరులమగిరి, అక్టోబర్ 01. మనం న్యూస్ : మండల పరిధిలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో 1984-85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నాటి చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఆదివారం విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాటి స్మృతులను నెమరువేసుకుంటు ఎంతో ఆత్మీయంగా పలకరించుకుని, గురువులకు కృతజ్ఞాభివందనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందడి పద్మారెడ్డి, రామిరెడ్డి, ఎండి రహ్మన్ అలీ, రామచంద్రయ్య, అంజయ్య, వెంకటనరసయ్య, విద్యార్థులు ఎట్టెం శ్రీను, యాదగిరి, మధుసుధన్‌రెడ్డి, మల్లేష్, సుభాష్‌రెడ్డి, సత్తయ్య, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### కౌన్సిలర్ వట్టె రేణుక బిఎస్‌పిలో చేరిక



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 01. మనం న్యూస్ : సూర్యాపేట మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ సతిమణి వట్టె రేణుక ఆదివారం హైదారాబాద్‌లోని బహుజనసమాజ్ పార్టీ(బిఎస్పీ)లో, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార ఆధ్వర్యంలో తన వందమంది అనుచరులతో కలిసి ప్రాథమిక సభ్యత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ వట్టె రేణుకను పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువను కప్పారు. ఈ కార్యక్రమంలో వట్టె ఐలమ్మ, పేట బిసి సెల్ అధ్యక్షుడు కుంభం వెంకన్న, పెన్‌పహాడ్ బిసి సెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, వల్లాల సైదులు, చింతపండు జానయ్య, మహ్మద్ చాంద్‌పాషా, ఎంపిపి భూక్య కాంతమ్మ, ముక్కాల పద్మ, లింగయ్య, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌టియు సమావేశానికి హాజరైన మంత్రి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 01. మనం న్యూస్ : జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పిఆర్‌టియు) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల కంటే ఎక్కువగా వీరి ప్రభావం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉండి ఒక సంఘంలా ఏర్పాటై తమకు ఉన్న సమస్యల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఆ సంఘం సభ్యులు కట్క్యూరి రవీందర్‌రెడ్డి, బొల్లి కొండ కోటయ్య, జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, జితేందర్‌రెడ్డి, వీరబాబు, మధుబాబు, లక్ష్మణ్‌రావు, వినోద్, రమేష్, నాగరాజు, తదతరులు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ డీగ్రీ కలేజీ ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా ర్యాలీ




సూర్యాపేట టౌన్, అక్టోబర్ 01. మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ డీగ్రీ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ హీ సేవా లో భాగంగా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్ విద్యార్థినిలు కళాశాల నుండి స్థానిక ట్యాంక్‌బండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీలా మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారంలో ఒక్కరోజును ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ట్యాంక్ బండ్ పరిసరప్రాంతాలను విద్యార్థినిలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వసీమ్, సురేష్, వేణు, శ్రీను, కాలేజీ సిబ్బంది నూతన్, మౌనిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

### నేడు పేటలో మంత్రి కేటిఆర్ పర్యటన

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 01. మనం న్యూస్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు నేడు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 11. 15 గం. దురాజ్‌పల్లిలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐటి హబ్‌ను ప్రారంభించి అటు నుండి 11.45 గం. జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి పక్కన గల సివరేజ్ ట్రీట్‌మెంట్ ఫ్లాంట్‌ను, ఎఫ్ఎస్‌టిపి కి శంకుస్థాపన, నూతన మున్సిపల్ కాంప్లెక్స్ ను ప్రారంభించి, అనంతరం జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోనాలని పేర్కొన్నారు.

# చందర్‌ను గెలిపిస్తే రామగుండంను దత్తత తీసుకుంటా

- మంత్రి కెటిఆర్





గోదావరిఖని, అక్టోబర్ 01 (మనం న్యూస్) : రాబోయే ఎన్నికల్లో కోరుకంటి చందర్‌ను అధిక మెజారిటీతో గెలిపిస్తే రామగుండం నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, ఐటీశాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హామీనిచ్చారు. ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన రామగుండం దశాబ్ది ప్రగతి సభలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల పేరుతో తమ దోస్తులైన అదాని, అంబానీలకు మోడీ అమ్ముతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను, కుట్రపూరితంగా మోడీ ప్రభుత్వం వేలం వేశా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారని, రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణి దశ మారిం దని, మహారత్నలాంటి సంస్థలతో దీటుగా వెలిగిపోతుందన్నారు. ఉత్పత్తి, లాభాల్లో రికార్డు బద్దలు కొడుతుందన్నారు. గతంలో 100 కోట్లు ఉ న్న లాభాలు ఇప్పుడు వేలకోట్లలోకి వెళ్తుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి కార్మికులకు 18 శాతం లాభాల వాటా ఇస్తే, కెసిఆర్ 32 శాతం లాభాల వాట ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రంగ సంస్థలను కాపాడుతుంటే, మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్దాక్షిణ్యంగా అమ్ముతున్నారని ఆరోపించారు. సింగరేణిలో వారసత్వ, డిస్మిస్ కార్మికుల ఉద్యోగాలు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని అ న్నారు. కెసిఆర్ అంటే నమ్మకమని, మోడీ అంటే అమ్మకమని అ న్నారు. రామగుండం నియోజకవర్గంలో 576 ఎకరాల సింగరేణి స్థలంలో ఇల్లు కట్టుకున్న 5 వేల మంది ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇప్పించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. అలాగే ఆరు దశాబ్దాల పాటు ఆగం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వారంటీలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలకు గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే 24 గం టల కరెంటు పోయి మూడు గంటల కరెంటు వస్తదని, ఐదేళ్ల అవకాశం ఇస్తే ఐదుగురు ముఖ్యమంత్రులు మారతారని, కుంభకోణాలు, అవినీతి జరుగుతాయని సూచించారు. 2 వందల రూపాయల పెన్షన్ ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ, 4 వేల రూపాయలు ఇస్తమని మోసపూరితమైన వాగ్దానా లతో ఓట్ల కోసం వస్తున్నారని,వారి మాటలను నమ్మి మోసపోవద్దని సూచరించారు. రైతులు, మహిళలు, పేద ప్రజల కోసం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. అనంతరం కృషి భూములకు, గృహలక్ష్మి, దళిత బంధు, మైనారిటీ ప్రొసీడింగ్ 58,59,76 జీవోల పట్టాలు,100కోట్ల మున్సిపల్ నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, భాను ప్రసాద్, మాజీ మంత్రి ఎల్ రమణ, నారదాసు లక్ష్మణరావు, కోలేటి దామోదర్, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, మిర్యాల రాజిరెడ్డి,కౌశిక హరి,పెంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సిగ్గుచేటు



మంచిర్యాల, అక్టోబర్ 01 (మనం న్యూస్): పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ హైమద్‌తో పాటు ఇతర కార్మిక సంఘ నాయకులను ఆదివారం ఉదయం ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని రీజియన్ సెక్రెటరీ బండారి రాజ లింగయ్య విమర్శించారు. కెటిఆర్ రాక సందర్భంగా పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టుల సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే అరెస్ట్ చేసిన కార్మిక నాయకులను బేషరతుగా విడుదల చేయాలన్నారు. ప్రశ్నించే గొంతులను, కార్మిక సమస్యలపై పోరాడే నాయకులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెట్టడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. కార్మిక సమస్యలు, ప్రజల బాగోగుల పట్ల చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## అరెస్టుల పేరిట ప్రజల అప్రజాస్వామిక పాలన



మంచిర్యాల, అక్టోబర్ 01 (మనం న్యూస్) : అక్రమ అరెస్టులు సాగిస్తోన్న ప్రభుత్వం ప్రతి పక్షాలను గొంతు ఎత్తకుండా చేస్తూ అప్రజాస్వామిక పాలన సాగిస్తోందని చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ మండిపడ్డారు. మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను శనివారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేటీఆర్ జిల్లా పర్యటనకు ఎలా వస్తారని ప్రశ్నించినందుకు అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హంగు ఆర్భాటాలతో ప్రజలను మళ్ళీ మోసం చేసేందుకు తిరుగుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ముందు వాటిని అమలు చేసి కొత్త హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార అహంతో అణచివేస్తే ప్రజలు మిమ్మల్ని అణచి వేస్తారని, నిజంగా అభివృద్ధి జరిగి ఉంటే అరెస్టులు ఎందుకని ప్రశ్నించారు. అరెస్ట్ ఐన వారిలో చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఖలీల్, కాంగ్రెస్ నాయకులు జూల లక్ష్మణ్, పాతర్ల నాగరాజు, బుర్ర కృష్ణ, అంక గౌడ్ తదితరులున్నారు.

## కరాటే పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు

- అభినందించిన మెట్‌పల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్



మెట్ పల్లి, అక్టోబర్ 01 (మనం న్యూస్) : గత నెలలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే టి.హెచ్.ఆర్ కప్ 2023 పోటీలలో మెట్‌పల్లి పట్టణకేంద్రానికి చెందిన జె.కె.ఎ.ఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ మెట్ పల్లి కి చెందిన 28 మంది విద్యార్థులు పథకాలు సాదించారు. పతకాలు సాధించిన కరాటే విద్యార్థులను పోలీస్ ఎస్.ఐ శ్యామ్ రాజ్ కరాటేలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పథకాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటే లో జాతీయస్థాయిలో పథకాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీ నాయుడు, కరాటే మాస్టర్లు నవీన్, పవన్ కళ్యాణ్, శివ సార్,అరుణ్, సురేందర్, ఆల్ రౌండర్ గంగాధర్, రమణ, ప్రవీణ్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విజెసి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



కరీంనగర్, అక్టోబర్ 01. (మనం న్యూస్) : ఎస్‌విజెసి కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ డేను శనివారం కనుల విందుగా ఆనందోత్సాహాలతో మేనేజ్మెంట్, ఉపాధ్యాయుల మధ్యలో రంగు రంగుల నూతన వస్త్రాలతో వివిధ ఆటపాటలతో మైమరిచే కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సీనియర్ ఇంటర్ విద్యార్థులు తమ యొక్క అనుభవాలను జూనియర్ ఇంటర్ విద్యార్థులతో పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భారత సంస్కృతి, నాగరికత చాటి చెప్పే విధంగా నృత్య ప్రదర్శనలు, నాటికలతో అలరించి అందరినీ ఆనందోత్సాహాలతో నింపి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు కళాశాలఅద్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల యాజమాన్యం మహిపాల్, వరప్రసాద్, రామిరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు ఆశీర్వదించడమే కాకుండా వారు విద్యా భవిష్యత్తు గురించి వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా ముందుకు తీసుకెళ్తామని వారిని ఆశీర్వదించారు.

## ఎంఐఎం కవ్వింపు చర్యలపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

- జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు
- బిజెవైఎం ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్, అక్టోబర్ 01 (మనం న్యూస్) : కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కార్యాలయం వద్ద ఎంఐఎం మూకలు కవ్వింపు చర్యలకు పాల్పడడంపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బీజెపి, బిజైవైం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ ఆ ధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కరీంనగర్ బిజెపి అ సెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాలశ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జోన్ బిజెపి శ్రేణులతో కలిసి తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు ఎంఐఎం, బిఆర్ఎస్‌ల అరాచకాల తీరుపై మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసన, ఆందోళన కార్యక్రమా లనుద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మజ్లీస్ అరాచకాలు, రెచ్చగొట్టే కార్యక్రమాలలో బిఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. నిజాం ఆలోచన విధానాలతో రాజ్యమేలుతున్న నయా నిజాం కేసీఆర్ అండదండలతో రాబోయే ఎన్నికల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారని, కరీంనగర్‌లో ఎంఐఎం అరాచకాలు మంత్రి గంగుల కమలాకర్ కనుసనల్లోనే జరిగినట్లు అర్థమ వుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంఐఎం ఇలాగే గొ డవలు సృష్టించి గంగుల కమలాకర్‌కు మైనార్టీ ఓట్లతో లబ్ధి చేకూరిన తీరును ప్రజలంతా గమనించాలన్నారు. ఎన్నికల్లో విజయం తర్వాత ఎంఐఎం జెండాతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, రాళ్లు రువ్విన ఘటన ఇంకా ఎవరు మర్చిపోలేదన్నారు. మంత్రి గంగుల కమలాకర్ గత కొద్ది రోజుల క్రితం ఎంఐఎం పార్టీ అధినేత ఓవైసీతో కరీంనగర్ ఎంఐఎం నేతలతో సమావేశమై ఏం చర్చలు జరిపారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమార్ ఇంటిపై, కార్యాల యంపై దాడులకు రూపకల్పన కోసం ఏమైనా చర్చలు జరిపారా అన్న అనుమానం ఉందన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఎంఐఎం నేతలు ఏర్పాటు చేసిన ర్యాలీని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారని, అనంతరం ర్యాలీ రూటును బండి సంజయ్ ఇంటి వ ద్దకు మళ్లించి, కవ్వింపు చర్యలు, అలజడులు సృష్టించే ప్రయత్నం చేశార న్నారు. ర్యాలీ సంజయ్ కార్యాలయం, ఇంటి వైపుకు వెళ్లడానికి కారణం ఏంటని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఎంపీ కార్యాలయం, ఇంటిపైనే దాడుల కు ప్రణాళిక రచిస్తే పోలీస్, ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుంద న్నారు. ఘటనకు బాధ్యులైన ఎంఐఎం నేతలు, కార్యకర్తలు, ఇందులో ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న బి ఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంక టరెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, సాయిని మల్లేశం, గ డ్డం నాగరాజు, రాపర్తి ప్రసాద్, బొంతల కళ్యాణ్, కటకం లోకేష్, ఊగిలే సుధాకర్ పటేల్, సిద్ది సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, బండారి గాయత్రి, బల్బీర్‌సింగ్, లడ్డు ముందడ, వరాల జ్యోతి, మామిడి చైతన్య, రచ్చ శ్రీనివాస్, ఊరడి శివారెడ్డి, తూర్పాటి రాజు, ఉప్పరపల్లి శీను, శ్రీ రాముల శ్రీ కాంత్, ఇసపెల్లి మహేష్, సంపత్ తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

## 15న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం.

- మండల అధ్యక్షులు మెగ్గాని రమేష్



తిమ్మాపూర్, అక్టోబర్ 01. (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఆత్మీయ సమ్మేళనం సన్నాక సమావేశాన్నిఆదివారం మండల అధ్యక్షులు మెగ్గాని రమేష్ ఆధ్వర్యంలో అలుగు నూర్ మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తారీకున (ఆదివారం) రోజున మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయుటకు గాను సమిష్టిగా తేదీని ఖరారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా నియోజకవర్గ కన్వీనర్ గంప వెంక న్న, నియోజక వర్గం యూత్ అధ్యక్షులు సల్ల మహేం దర్, పర్లపల్లి మాజీ ఎంపీటీసీ చిందం చంద్రమౌళితో పాటు పలు గ్రామల మున్నూరు కాపు సంఘం అధ్య క్షులు చొూదొూ మల్లేశం, బోనాల సంపత్, ముంజం నారాయణ, జక్కుల రాములు, పెంట రాజయ్య, ఆకుల శ్రీధర్, బండమిది శ్రీనివాస్, శెట్టి మల్లయ్య, నాయకులు కొత్త వెంకన్న, సల్ల కిష్టయ్య, పురంశెట్టి అనోహర్, గుమ్మడి రాజు, సల్ల జితేందర్, ముంజం శ్రీనివాస్, ముంజం కనకయ్య, ఏర్పాటు రాజయ్య, చిందం మల్లేశం, చిందం మహేష్, బోనాల వెంకటేష్, చిందంసంపత్, చిందం చంద్రయ్య, చల్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌గా మార్చే విషయంలో సిఎం చొరవెందుకు..?

- టిజిబికెఎస్ లాభం కోసమేనా..?
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

మంచిర్యాల, అక్టోబర్ 01. (మనం న్యూస్): బదిలీవర్కర్లను జనరల్ మజ్దూర్‌గా మార్చే విషయంలో సిఎం కెసిఆర్ చొరవ తీసుకోవాల్సిన పరిస్థితి ఏమిటని..? సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ విషయమై ప్రతి ఒక్క సింగరేణి కార్మికుడు ఆలోచించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. గతంలో కార్మికులందరికీ వచ్చిన పదోన్నతులు గాని, ఫాస్టాక్ ట్రైనింగ్స్, పదవుల మార్పు ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో చేసినట్లు, వాటికి రుజువులు ప్రస్తుతం ప్రతి కార్మికుడు అనుభవిస్తున్నట్లు తెలిపారు. నయాపైసా లాభంలేని బదిలీవర్కర్లను జనరల్ మజ్దూర్లుగా చేస్తున్న ఆర్డర్ చూస్తే, ఆ ఆర్డర్ కూడా ముఖ్యమంత్రి ఇప్పిస్తే, మరి లక్షల జీతాలు తీసుకునే అధికారులు, నాయకులెందుకో కార్మికవర్గం ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. ఇది కేవలం బిఆర్ఎస్ అనుబంధ సంఘం టిజిబికెఎస్‌కు మాత్రమే లాభం చేకూర్చడానికి యాజ మాన్యం చేస్తున్న చీఫ్ ట్రిక్ గా భావించాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 31 వార్డులో శ్రమదానం



మంచిర్యాల, అక్టోబర్ 01. (మనం న్యూస్) : పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31 వార్డులో కౌన్సిలర్ సురేష్ బద్వా ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛందంగా శ్రమదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అన్ని ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు విమల, నజిరిన్, వార్డు ప్రెసిడెంట్ అహ్మద్, మహిళా ప్రెసిడెంట్ గుండా ధనలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

## కుక్కల స్వైరవిహారం.. 18 గొర్రెల మృతి



చిగురుమామిడి, అక్టోబర్ 01. (మనం న్యూస్) : మండల కేంద్రంలోని రాజన్న పల్లెలో వీధి కుక్కల దాడిలో అన్నె సమ్మయ్యకు చెందిన 18 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సమ్మయ్య ఉదయం గొర్రెలను తీసుకుని బయటకు వెళ్లగా వాటి పిల్లలను దొడ్డిలో ఇనుప జాలీల కంచెలో ఉంచారు. అనంతరం అక్కడకు వచ్చిన వీధి కుక్కలు ఇనుప జాలీలను తోసుకుని వెళ్లి అందులోని 18 గొర్రె పిల్లల గొంతులు కొరికి చంపివేశాయి. ఘటనా స్థలాన్ని యాదవ సంఘం అధ్యక్షులు ముక్కెర సదానందం యాదవ్, ఉపాధ్యక్షులు ముక్కెర మల్లేశం యాదవ్, డైరెక్టర్లు కాశవేణి ఓదెలు చౌదరి, మనోజ్ కుమార్, పోతరవేణి అనిల్ సంఘం సభ్యులు పరిశీలించారు. గొర్రె పిల్లల మరణాన్ని చూసి సమ్మయ్య, అతని తల్లి, భార్య రోదిస్తున్న తీరు అందరినీ కంట తడి పెట్టించింది. ఇప్పటికైనా వీధి కుక్కల బెడదను తప్పించడానికి ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# వాళ్ల గ్యారెంటీలనెవరు నమ్ముతారు..?

(మొదటిపేజి తరువాయి)



తారక రామారావు వ్యాఖ్యానించారు. ఆదివారం చెన్నూరు అసెంబ్లీ నియోజకవ ర్గంలోని మందమర్రి, కేతనపల్లి ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులు ప్రా రంభించేందుకు వచ్చిన కెటిఆర్‌కు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కలెక్టర్ బదావత్ సంతోష్‌లు హెలిపాడ్ వద్ద పుష్పగుచ్చా లందించి ఘన స్వాగతం పలికారు. మొదటగా మందమర్రి మండలంలో పర్యటించిన కేటీఆర్ పెద్దపెల్లి ఎంపి వెంకటేష్ నేత, మంచిర్యాల్ ఎమ్మె ల్యే నడిపల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలి సి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చే శారు. సండ్రోన్ పల్లిలో ఐదు వందల కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. అలాగే మందమర్రిలోని షిర్కే కాలనీలో కోటి రూ పాయలతో కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం, సమ్మక్క సారక్క మ హిళ భవనం, బతుకమ్మ ప్రాంగణం, 560 డబుల్ బెడ్ రూమ్ గృహాలు, సెంట్రల్ లైటింగ్, అర్బన్ మిషన్ భగీరథ, ఓవర్ టాంక్ లను ప్రారం భించారు. అనంతరం రోడ్ షో ద్వారా మందమర్రి మార్కెట్ సెంటర్, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ జాతీయ పార్టీలు అయి నా బిజెపి, కాంగ్రెస్‌ల పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మోడీ అంటే మొండి, తొండి అని, ఆయన ఆదానికి అమ్ముడుపోయి, సిరుల మాగాణి సింగరేణిని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏ ర్పడ్డాక దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా కేసీఆర్ అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారని కెసిఆర్ అంటే నమ్మకమని, మోడీ అంటే అమ్మకమని వి మర్శించారు. ఆర్మీ సైనికుల మాదిరిగానే సింగరేణి కార్మికులకు కూడా ఇ న్కమ్ టాక్స్ ఉపసంహరించాలని తాము కోరినా మోడీ పట్టించుకోలేద న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములకు వారంటీ లు లేవన్నారు. బిఆర్ఎస్ అంటే స్కీములు, కాంగ్రెస్ అంటే స్కామ్‌లు అ ని ఎద్దేవా చేశారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని బిఆర్ ఎస్ ఎంపీలను గెలిపించుకొని రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధివైపు దూసుకు పోవాలని ఆయన అన్నారు. గత పాలకులు సింగరేణి ప్రాంతాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో 76 జీవో ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్ లు వెయ్యి కోట్లు ఇచ్చి సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తున్నామని తెలిపారు. పాలకవర్గంలేని మందమర్రి మున్సిపాలిటీకి 25 కోట్ల అదనపు నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో యాభై కోట్లతో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ ప్లానింగ్ నడుస్తుందని, రాబోయే రోజులలో 1658 కోట్లతో చెన్నూరు ఎత్తిపోతల పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలో చెన్నూర్ ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి మారతాడని రైతుబంధుకు రామ్ రామ్ చెప్పి దళిత బందుకు జై భీమ్ అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలు గులాబీ పార్టీకి హ్యాట్రిక్ విజయం కట్ట పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల్క సుమన్ ప్రభుత్వ విప్పుగా ఉంటేనే సిరిసిల్ల, సిద్దిపేటకు దీటుగా అభివృద్ధి చేశారంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి అయితే మందమర్రి రూపురేఖలే మారిపోతాయని, ఇలాంటి నాయకున్ని లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన అభ్యర్థించారు. చెన్నూరు ప్రజలు కాంగ్రెస్, బిజెపి బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజా సంక్షేమం వైపు నడుస్తున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

# మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవికి అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు

- ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి





భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 1, (మనంప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో బందోబస్తు విధి నిర్వహణలో శనివారం ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి ప్రాణాలను కోల్పోయిన కొత్తగూడెం వన్టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భౌతికకాయానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలు శ్రీదేవికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. భద్రాచలం విఐపి బందోబస్తు డ్యూటీలో భాగంగా దురదృష్టవశాత్తు కాలువలో జారిపడి మృతి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భౌతికకాయానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మరియు ఆయన సతీమణి ప్రీతి నివాళులర్పించారు. అనంతరం కొత్తగూడెం ఓఎస్డీ టి. సాయి మనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్తో పాటు జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆమె భౌతికకాయానికి ఘనంగా నివాళులు అర్పించారు. దురదృష్టవశాత్తు జరిగిన ఈ ఘటనకు జిల్లా ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తక్షణ సాయం కింద ఎస్పీ తమ వ్యక్తిగతంగా లక్ష రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



పోలీస్ అధికారుల అసోసియేషన్ తరపున 20 వేల రూపాయలను దహనసంస్కారాల నిమిత్తం అందించారు. ఎస్పీ పర్యవేక్షణలో అధికారిక లాంఛనాలతో శ్రీదేవి అంత్యక్రియలను నిర్వహించారు. 1995 బ్యాచ్నకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీదేవి ఒక మంచి పోలీసు అధికారి అని, ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్, భద్రాచలం టౌన్, కొత్తగూడెం 2టౌన్, పోలీస్ కంట్రోల్ రూమ్ మరియు కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్లలో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆమె మరణం జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ శాఖకు ఆమె అందించిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. పోలీస్ శాఖ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీదేవి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

### హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే వనమా

భద్రాద్రి విధి నిర్వహణలో కొత్తగూడెంకు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ప్రమాదవశాత్తు మరణించిన కొత్తగూడెం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి స్వగృహానికి వెళ్లి హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి, ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి అంతిమయాత్రలో ఎమ్మెల్యే వనమా పాల్గొన్నారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఏ వనమా తెలిపారు.ఎమ్మెల్యే వనమా వెంట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు పూర్ణ, కేకే శీను, మల్లెల ఉషారాణి, కూరపాటి సుదాకర్, వెంకట్ యాదవ్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన నాగమణి నియామకం



గార్ల, అక్టోబర్ 01, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గార్ల మండలం సీతంపేట ఎంపిటీసి గుండెబోయిన నాగమణిని నియమిస్తున్నట్లుమహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ఆదివారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నా మీదా నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు నా వంతుగా కాంగ్రెస్పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం తన శాయశ క్తులా కృషి చేస్తానని తెలియజేశారు.తనకు అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మురళీ నాయక్ డాక్టర్ రామచంద్ర నాయక్ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు వేంనరేందర్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గార్ల మండల నాయకులు సూరపు రెడ్డి వెంకట్ రెడ్డి,కోనకంచి రామకృష్ణ రావు, జాస్తి సాగర్ బాబు గార్ల,బయ్యారం మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 5న కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

- డిడిలు కట్టిన ప్రతి ఒక్కరికీ గొర్రెల పంపిణీ చేయాలి



దంతాలపల్లి, అక్టోబర్ 01, (మనం న్యూస్): మండలంలోరెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారులందరికీ గొర్ల పంపిణీ వెంటనే చేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం దంతాలపల్లి మండలం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలయ్య, ఎర్రబోయిన మురళి పిలుపునిచ్చారు. ఆదివారం దంతాలపల్లి మండల కేంద్రంలో జీఎంపిఎస్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలేష్, ఎర్రబోయిన మురళి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశ సాక్షిగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లాలో 4000 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని వారు అన్నారు. దంతాలపల్లి మండలంలో కూడ సుమారు 110 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 43, 750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని తెలిపారు. గొర్రెలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే ను కలవగా గ్రామంలో ఉన్న యాదవులు అందరూ బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తానని ప్రమాణం చేయాలని చెబుతున్నారని అన్నారు. గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల మంత్రుల ప్రమేయం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిఎంపిఎస్ నాయకులు మిట్టపల్లి గంగయ్య, జనిగల సురేష్, జనిగల హరీష్, ఒర్రె లింగన్న, ఒర్రె ఉమేష్, బోర మల్లయ్య, కోడి ఉప్పలయ్య, కోడి సింహాద్రి, చీమల వీరప్ప, వీరబోయిన మల్లయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా

మణుగూరు, అక్టోబర్ 01, (మనం న్యూస్): మణుగూరు ప్రధమ శ్రేణి జ్యుడిషియల్ కోర్టు ఆవరణలో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు ఆదివారం మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో బాగంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. కోర్టు కానిస్టేబుల్లు కోర్టు భవనంతోపాటు కోర్టు ఆవరణను పరిశుభ్రం చేసారు. కోర్టు పరిసరాల్లోని చెత్త చెదారాన్ని తొలిగించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రదమంగా ప్రతిఒక్కరు చెత్తను తగ్గించేందుకు కృషి చేయాలని, ఇందుకు కోసం మరల ఉపయోగించే వస్తువులనే వినియోగించాలని, వాటిని రీసైకిల్ చేసే విదానాన్ని పొత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్మాజీ అధ్యక్షుడు, న్యాయవాది కె విజయరావు, చిర్ర రవికుమార్, కోర్టు సూపరింటెండెంట్ రమేష్, సిబ్బంది. రేఖ, జాన్సీ,దనమ్మ, వెంకటేశ్వర్లు, కోర్టు కానిస్టేబుల్లు మురారి, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సింగరేణి ఏరియాలో 146 శాతం బొగ్గు ఉత్పత్తి

- ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్




ఇల్లందు, అక్టోబర్ 01, (మనం న్యూస్): ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ వివరించారు. సెప్టెంబర్-2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.12 లక్షల టన్నులకు గాను 3.10లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 146 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 1.97 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.37 లక్షల టన్నులు రోడ్డు మార్గంద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.87 లక్షల టన్నులు మొత్తం 3.21 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. సెప్టెంబర్ నెలలో 52 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలను వివరిస్తూ సీఎం కార్యాలయంలో సింగరేణి ఉద్యోగులకు ఎస్డి క్వార్టర్స్ సి టైప్ క్వార్టర్స్ మంజూరు కావాలని దరఖాస్తు చే సుకున్న దరఖాస్తుదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి అర్హత కలిగిన వారికి క్వార్టర్స్ మంజూరు చేయడం జరిగింది, సింగరేణి ఏరియా అధికారులు ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కాకతీయ యూనివర్సిటీ కొత్తగూడెంలో 2023 24 సంవత్సరానికి గాను బీటెక్ పోలీసులలో ప్రవేశానికి మిగిలిన సూపర్ న్యూమరీ సీడ్స్ కోసం రెండవ దశ కౌన్సిలింగ్ దరఖాస్తులు కోరడమైనది అందులో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రెండు సీట్లు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్. మైనింగ్ ఇంజనీర్ ఒక సీటు. ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్స్. రెండు సీట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రెండు సీట్లు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. సింగరేణి సేవా సమితి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 23 24 సంవత్సరం గాను ఇల్లందు టేకులపల్లి ఉపరితల గనుల ప్రభావితప్రాంతాలు నిరుద్యోగ మహిళలకు నిర్వహించే వివిధ వృత్తి శిక్షణ కోర్సులైన టైలరింగ్ బ్యూటిషన్ మగ్గం కంప్యూటర్ కోర్సులలో మూడు నెలపాటు శిక్షణ ఇచ్చేందుకు అనుభవం అర్హత కలిగిన శిక్షకుల నుండి దరఖాస్తు దరఖాస్తులు కోరడమైనది. జీఎం కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు జే కే ఉపరితల గని ప్రభావిత గ్రామాలకు ప్రజలకు ఏరియా జనరల్ మేనేజర్జాన్ ఆనంద్ చేతుల మీదుగా పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు,ఏ.జి.ఎం(ఐ.ఇ.డి)యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు తదితరులుపాల్గొన్నారు.

## రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలి

- వరి ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్
- డాక్టర్ చందా సంతోష్ కుమార్



అశ్వాపురం అక్టోబర్ 01, (మనం న్యూస్): అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ ఆధ్వర్యంలో మల్లెల మడుగు గ్రామంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను పినపాక నియోజకవర్గం టీపీసీసీ మెంబర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని, మెరుగైన 9 గంటల కరెంటు, జలయజ్ఞం పేరిట అనేక ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నాను. ఇప్పుడున్న టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది తప్ప రైతులకు ఎటువంటి న్యాయం జరపలేదని అన్నారు. కాళేశ్వరం పేరు మీద వందల కోట్లు వారి సొంత ఖజానాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని, కౌలు రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు మహిళలకు మహా లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి పథకం, చేయూత, యువ వికాసం, రైతు భరోసా,వంటి పథకాలు అమలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చంచల రాము, వీర రాఘవులు బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహారావు, అశ్వాపురం మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్, రొడ్డ నాగరాజు, సోమవరపు నవీన్, పోడుపుగంటి సైదులు,బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బషీరుద్దీన్, నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు నూప సురేష్, మణుగూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మణుగూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, బూర్గంపాడు మండలం నాయకులు షేక్ కాజా మియా, ఉండటి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



భద్రాచలం, అక్టోబర్ 01, (మనం న్యూస్)ః మధ్యాహ్న భోజన వర్కర్లకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని నాలుగో రోజు దీక్షలను ప్రారంభించిన సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు గతంలో సమ్మె చేసినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో 2000 వేతనం పెంచుతున్నామని ప్రకటించి నేటి కి కూడా ఆ నిధులు విడుదల చేయలేదన్నారు. వెంటనే వాటిని విడుదల చేయాలన్నారు. వారి కనీస వేతనం 26,000 ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న పనికి అదనంగా ఉదయం రాగి జావ కాయటం అలాగే అల్పాహార కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం ప్రవేశపెడుతున్నందున వారికి పని భారం పెరుగుతున్నందున తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు. నాలుగో రోజు సమ్మెకు సిపిఎంపార్టీపట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సంఘీభావం తెలియజేశారు. అంగనవాడి యూనియన్ బాధ్యులు కార్యదర్శి లలిత సీనియర్ అంగన్వాడి నాయకులు విపుల, విజయలక్ష్మి, తిరుపతమ్మ తదితరులు సంఘీభావం తెలియజేశారు మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు పిలక శివమ్మ ,అక్కల జ్యోతి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మిర్చి పంటలను పరిశీలించిన సిపిఎం బృందం

కారేపల్లి రూరల్, అక్టోబర్ 01, (మన న్యూస్): వేల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని వైరస్, గుబ్బ రోగం సోకి చేతికొచ్చిన పంట నష్టం జరిగిందని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతిన్న మిర్చి పంట రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాటిమీదగుంపు, చీమలపాడు, బాజుమల్లాయి గూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో మిర్చి రైతుల పంటలను సిపిఎం బృందం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా భూఖ్యా వీరభద్రం మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక మిర్చి తోటలకు వైరస్ సోకి చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సరిగా పనిచేయకపోవడంతో వైరస్ను ఎదుర్కొనే దారి కనిపించక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఇంత నష్టం జరిగినా ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వ్యవసాయ శాఖ స్పందించలేదని ఆయన ఆరోపించారు. మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోకపోతే అప్పుల భారంతో ఆత్మహత్యలు పాల్పడే ప్రమాదం ఉందని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దెబ్బతిన పంటలను సర్వే నిర్వహించి కనీసం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతుల పట్ల ప్రభుత్వాల వైఖరి మార్చుకొని సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మిర్చి రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ధరావత్ సైదులు నాయక్, మండల కమిటీ సభ్యులు యనమనగళ్ళ రవి, వల్లబోయిన కొండలరావు, బానోతు భావ్ సింగ్ నాయక్, సురపాక సర్వయ్య, తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు మాళోత్ శోభన్ నాయక్, సీనియర్ నాయకులు యెర్రిపోతుల భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, మిర్చి రైతులు చందావత్ కోటి, రంగు రాములు, కేశోతు బిక్షపతి, రంగు శ్రీను, వెంకన్న, గుగులోతు బింజా, భూక్యా రాములు బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు



పెద్దవంగర, అక్టోబర్ 01, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ముత్తినేని కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్,సుధాకర్ రావు ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు ముత్తినేని విష్ణుమూర్తి వెంకన్నలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ముత్తినేని శ్రీనివాస్, ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమార స్వామి, వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, నాయకులు బొల్లు ఊషయ్య, వెంకటేశ్వర్లు, దంతాలపల్లి శ్రీనివాస్, శ్రీను, సతీష్, గణేష్, సొంబాబు, నవీన్సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



పెద్దవంగర, అక్టోబర్ 01, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ముత్తినేని కమలమ్మ కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ 5 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా కమలమ్మ కుమారులైన ముత్తినేని విష్ణుమూర్తి, ముత్తినేని వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గోగుల వెంకటమల్లు కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన యస్కె రంజాన్ అనారోగ్యంతో హాస్పిటల్ ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికిరాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయంగా 2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు దుంపల శ్యామ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారాం, మండల నాయకులు దాసరి శీను, అనపురం శీను,గ్రామ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్, గ్రామ ఉపాధ్యక్షులు బొల్లు వెంకన్న, గ్రామ ప్రదాన కార్యదర్శి భాషబోయిన యాకయ్య, వార్డు సభ్యులు దంతాలపల్లి ఎల్లయ్య,సీనియర్ నాయకులు బండారి వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు దండుగల ఎల్లయ్య, దంతాలపల్లి సోమనర్సయ్య, ఓర్సు ఎల్లయ్య, ముత్తినేని సోమేశ్వర్, తురక సుధాకర్, భాస్కర్, క్రిస్టఫర్, బొల్లు సతీష్, మద్దెల యాకయ్య, మద్దెల వెంకటసోములు, గ్రామ యూత్ అధ్యక్షులు దంతాలపల్లి ప్రశాంత్, ఎడెల్లి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజానీకం

- ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



ఇల్లందు, అక్టోబర్ 01, (మనం న్యూస్): ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. టిఆర్ఎస్ పార్టీలో చేరాలనుకొని వచ్చిన వారికి ఎమ్మెల్యే హరిప్రియ కండవాలు కప్పి స్వాగతం పలికారు. సుమారుగా 166 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్, న్యూ డెమోక్రసీ నుంచి 166 కుటుంబాలు బీ ఆర్ఎస్లో చేరాయన్నారు. ఇల్లందు మండల బోయి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ శంకర్, మండల కమిటీ సభ్యులు బానోత్ భీమ్ సాగర్, అజ్మీర రమేష్, గంగావత్ మంచ వారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఇల్లందు మండలం వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మండల ఉపాధ్యక్షుడు బానోతు రమేష్, ఇల్లందుమండల ఆత్మ కమిటీ కన్వీనర్ పూనం కమల, పిఎసిఎస్ డైరెక్టర్ నునావత్ లస్కర్. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దేవుల, కవిత, మాణిక్యరం జిపి అధ్యక్షులు బోర్ర రమేష్, పోచారం జిపి అధ్యక్షులు మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత సమాజం కోసం కృషి చేయాలి : ఐటిసి




బూర్గంపహాడ్, అక్టోబర్ 01, (మనం న్యూస్): స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొన్నారు. మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ లోని ప్రధాన కూడలి వద్ద చేపట్టిన స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లను ఊడ్చి ప రిసరాల ను శుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛత హే సేవా కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యి చెత్త రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.

## భూ నిర్వాసితుల గోడు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- నిర్వాసితుల సంఘం నాయకులు బొంతు రాంబాబు, తక్కెళ్ళపాటి భద్రయ్య



ఖమ్మం, అక్టోబర్ 01, (మనం న్యూస్): భూ నిర్వాసితుల అభిప్రాయాలు, అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోకుండా నాగపూర్ అమరావతి పారిశ్రామిక గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం శంకుస్థాపన చేయడం దురదృష్టకరం అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూ నిర్వాసితుల గోడు పట్టించుకోకుండా తీరని అన్యాయం చేస్తున్నాయని నిర్వాసితుల సంఘం నాయకులు బొంతు రాంబాబు, తక్కెళ్ళపాటి భద్రయ్య అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్లో జరిగిన భూ నిర్వాసితుల సమావేశంలో మాట్లాడుతూ నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి భూ సేకరణ సందర్భంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించకుండా, రైతులు, ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలో మొట్టమొదటి పారిశ్రామిక గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలు, నగరాలకు దూరంగా నిర్మాణం చేపట్టాలని చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లాలో పలు గ్రామాల సమీపంలో నుంచి, ఖమ్మం నగరానికి అతి సమీపంలో నూతన కలెక్టర్ కార్యాలయం పక్కనుంచి వెళ్లేందుకు ప్రయత్నం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు నున్నా నాగేశ్వరరావు, మాదినేని రమేష్, వేములపల్లి సుధీర్ ప్రతాపనేని వెంకటేశ్వరరావు, బోజెడ్ల వెంకటయ్య, మందడపు రవీంద్ర, నాగళ్ళ శ్రీధర్, తుళ్ళూరు రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 300 మందికి రోగనిర్ధారణ పరీక్షలు

- ఉచితంగా మందుల పంపిణీ



నేలకొండపల్లి, అక్టోబర్ 1(మనం న్యూస్) : నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మంకు చెందిన మెడ్విన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మండలంలోని చెరువుమాదారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. తొలుత ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఈఊరి సుజాత ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి చెరువుమాదారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన 300 మంది ప్రజలు విచ్చేసి వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో మెడ్విన్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు సిబ్బంది వారికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మెడ్విన్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు సిహెచ్ రంజిత్ రావు, టీవీ రవికుమార్, సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడ్విన్ హాస్పిటల్ యాజమాన్యం పాష, జి రవికాంత్, మదార్, వంశీ, హాస్పిటల్ సిబ్బంది, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎల మద్ది లెనిన్, కోశాధికారి తెలగొర్ల లింగస్వామి, గెల్లా జగన్మోహన్రావు, మచ్చ రఘుపతిరావు, చావా గణపతిరావు, పొన్నగాని శ్రీను, కనపర్తి కోటేశ్వరరావు, ఏటుకూరి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.5 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం

- ప్రగతిలో దూసుకు వెళ్తున్న తెలంగాణ
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



బూర్గంపహాడ్, అక్టోబర్ 01, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండలంలోని కోయగూడెం, తాళ్ల గోమ్మూరు, సారపాక గ్రామపంచాయతీలలో సుమారు 2 కోటి 5 లక్షల రూపాయలతో ఎస్ డి ఏప్ నిధులతో నిర్మించిన 46 సిసి రోడ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో సీఎం కేసీఆర్ వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నమన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని సంక్షేమంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంద అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలతో రాష్ట్రం పచ్చగా కలకలాడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ సర్కార్ పెద్దపీట వేస్తున్నదని అన్నారు.

# అభివృద్ధికి గుమ్మంగా నగరాన్ని తీర్చిదిద్దా

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం అక్టోబరు 01, (మనం బ్యూరో): ఖమ్మం నగరాన్ని అభివృద్ధికి గుమ్మంగా తీర్చిదిద్దామని, నగర ప్రజలఅవసరాలకనుగుణంగాప్రతి డివిజన్లో రహదారులు, డ్రైన్లు, పార్కులు, జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్, ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పలు డివిజన్లలో రూ.1.47 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్ నందు రూ.20 లక్షలతో విడిఎప్ టెక్నాలజితో నిర్మించిన సీసీ రోడ్లును, ఓపెన్ జిమ్, మున్సిపల్ సాధారణ నిధులు రూ.32.96లక్షలతో ఎర్పాటు చేసిన పార్క్‌ను మంత్రి పారంభించారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.10లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 31 వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లును మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కనీసం నడవడానికి కూడా సరైన రోడ్డు మార్గం లేని పరిస్థితుల నుండి నేడు అన్ని ప్రధాన రహదారులు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు ఎర్పాటు చేసి, అన్ని గల్లీలలో అత్యాధునిక టెక్నాలజీతో నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించి ప్రజా రవాణాను మెరుగు పరచడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి ముందు సీసీ డ్రైన్ లతో పాటు సీసీ రోడ్లునేడు ఉన్నాయని, వీటితో పాటు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఎసిపి గంటా వెంకట్రావు, జి శ్రీనివాస్, కాటా సత్యనారాయణ బాబ్జీ, కమర్తపు సరిత, సుజాత, రైస్ మిల్లర్లస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర రావు, తోట ఉమరాణి వీరబద్రం, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, రమాదేవి, దండగల రాంబాబు, వేముల వీరయ్య, వల్లేపు భద్రం, తమ్మిశెట్టి గోవిండ్, వల్లెపు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

- సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ
- పిఎసిఎస్ నూతన గోదాముల ప్రారంభం



నేలకొండపల్లి, అక్టోబర్ 01, (మనం న్యూస్): నేలకొండపల్లి మండలంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేం దర్‌రెడ్డి ఆదివారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పైనంపల్లి, రామచంద్రపురం, నాచేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్య వసాయ సహకార పరపతి సంఘాల నూతన గోదాములను, రైతు సేవా కేంద్రాలను ఆయన ప్రారంభించారుపై నంపల్లి, రామచంద్రపురం పిఎసిఎస్ పరిధిలోని సుర్దేపల్లి గ్రామంలో 34.20 లక్షల రూపాయలతో నిర్మించిన గోదా ముతో పాటు రైతు సేవ కేంద్రాలను ఎమ్మెల్యే కందాల ప్రారంభించారు. పైనంపల్లి పిఎసిఎస్ వారి సహకారంతో మంజూరైన వ్యవసాయరు ణాలను, ఇన్సూరెన్స్ చెక్కులను రైతులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాముల నిర్మాణంతో రైతులకు సరిపడా ఎరువులను నిల్వ చేసుకునే సౌకర్యంతో పాటు అగ్రి అవుట్లెట్ల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు లాభాలు చేకూర్చేందుకు ఉపయోగపడతాయన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి ఆయన విరాళం అందజేశారు. నాచేపల్లి గ్రామంలో పిఎసిఎస్ నూతన గోదాముతో పాటు నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చర్చికి ఆయన విరాళం అందజేశారు. మండలంలోని మంగాపురం చినతండాలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ తల్లి, సేవాలాల్ మహారాజు దేవాలయాలను సందర్శించి విరాళం అందజేశారు. రాయగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ముజ్జుగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి, చర్చి నిర్మాణానికి, నేలకొండపల్లి మండల కేంద్రంలో పెంతుకోస్తు చర్చి నిర్మాణానికి విరాళాలు అందజేశారు. గువ్వలగూడెం గ్రామంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు రామాలయ నిర్మాణానికి, పీర్ల చావిడి నిర్మాణానికి విరాళం అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు 6 లక్షల 82 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండలంలోని రాయగూడెం, కోర్లగూడెం గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే కందాల పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీవజ్జారమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సహకార సొసైటీ చైర్మన్లు గూడవల్లి రామబ్రహ్మం, నాగుబండి శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, వల్లూరిపల్లి లక్ష్మీనారాయణ, సర్పంచులు రాయపూడి నవీన్, మందడి రాజేష్, భూక్యా సుధాకర్, వంగూరి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, నాయకులు వజ్జా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, మంకెనపల్లి రాము, బచ్చలకూరి శ్రీను, గొలుసు రవి, వంగవీటి నాగేశ్వరరావు, చీట్ల భాస్కర్ రెడ్డి, కొండా కనక ప్రసాద్, వెంకట్ నారాయణ, ధరావత్ రాధాకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఒక మౌలిక సూత్రం

- లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి




ఖమ్మం, అక్టోబర్ 01, (మనం బ్యూరో): పౌరుల జీవన విధానంలో స్వచ్ఛత ఒక మౌళిక సూత్రంగా మారాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్బిఐ జూబ్లీపురలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేప ట్టారు. ఇట్టి కార్యక్రమాన్ని కల్లూరు యూబిఐ, పాండురంగాపురం ఎపిజీవిబి, వైరా రోడ్ ఐఓబీ బ్యాంకు బ్రాంచులు, డిసిసిబి ప్రధాన కార్యాలయంలోను చేపట్టి లోపల, బయట శుభ్రం చేసి, చెత్తా చెదారం తొలగించినట్లు ఎల్డిఎం తెలిపారు. నగరాలు చెత్తాచెదారంలేనివిగా, సంపూర్ణ స్వచ్ఛత సాకారం అయ్యేలా ప్రతిజ్ఞ చేయాలని ఎల్డిఎంపిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచుల మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో స్వచ్ఛభారత్



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01, (మనంప్రతినిధి): కేంద్ర న్యాయశాఖ, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది జిల్లా కోర్ట్ ఆవరణలో ఉన్న చెత్త, రాళ్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఏం.శ్యామ్‌శ్రీ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సుచరిత, డిప్యూటి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు, న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్, లగడపాటి సురేష్,మల్లికార్జున్, మీనా కుమారి, జి. ప్రమీల, కృష్ణకుమారి, న్యాయశాఖ ఉద్యోగస్తులు, నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌దే తెలంగాణ...!

- పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, అక్టోబర్ 01, (మనం బ్యూరో): నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లూరుతున్నారని... పక్కాగా రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే తెలంగాణలో విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో ఆదివారం పర్యటించారు.పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని... నిరుద్యోగ భృతి ఊసేలేదని... డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చింది లేదని... దళితులకు మూడు ఎకరాల హామీ నెరవేర్చలేదని... వీటితో పాటు ఇంకా ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అబద్ధాపు మాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ అవే మభ్యపు మాటలతో మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొడతామని కలలుగంటున్న బీఆర్ఎస్ పాలకుల కలలు కలలుగానే మిగిలిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజానీకమంతా కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడెప్పుడు ఓట్లు వేయాలని ఎదురుచూస్తున్నారన్నారు. ఇంకో రెండు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద రోజుల్లోనే అమలు చేసి చూపెడుతుందని తద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# లెక్క తేలుస్తా.. సమన్వయం కోసం అందుబాటులో ఉంటా

- గత పొరపాట్లు జరగవద్దు
- ఎమ్మెల్యే రాములు నాయక్ ది గొప్ప మనసు : ఎంపీ నామ నాగేశ్వరరావు
- వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి : తాతా మధు




కారేపల్లి, అక్టోబర్ 01, (మన న్యూస్): సింగరేణి మండలంలో గత పార్లమెంట్ ఎన్నికలలో జరిగిన తప్పు మళ్లీ జరగద్దని పాత లెక్కలు మొత్తం ఉన్నాయని ఈసారి లెక్క తేల్చి వడ్డీతో సహ బిఆర్ఎస్‌కు ఓట్లుపడే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కారేపల్లిలోని లక్ష్మి నరసింహ గార్డెన్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్, ఎంపీ నామ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ కార్యకర్తల ఘనస్వాగతాల మధ్య భారీ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సింగరేణి మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికలలో సింగరేణి మండలంలో కారు గుర్తుకు తక్కువ ఓట్లు పడ్డాయని ఈసారి ఆ పొరపాటు జరగకుండా కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో సిట్టింగ్ స్థానాలలో వారికే టికెట్లు కేటాయించినా అనేక చోట్ల అసమ్మతి గళం నెలకొందని, వైరాలో మాత్రం రాములు నాయక్ టికెట్ రాకపోయినా కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని పేర్కొనడం పట్ల ఆయన గొప్ప మనసు తెలుస్తుందన్నారు. అటువంటి మంచి మనసున్న రాములు నాయక్‌ను కేసిఆర్ తప్పకుండా ఆదరిస్తారని పార్టీ మొత్తం అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని అభ్యర్థి మదన్ లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్ కలసిపోయారని క్షేత్రస్థాయిలో కార్యకర్తల సైతం ఎటువంటి విభేదాలు లేకుండా ఏకతాటిపై వచ్చి మదన్ లాల్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యకర్తల సమన్వయం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఏ చిన్న సమస్య వచ్చినా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికలను సులువుగా తీసుకోవద్దని, ఐదు సంవత్సరాలపాటు ప్రజలను పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం గ్యారంటీ కార్డుల పేరుతో ప్రజల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గ్యారెంటీ కార్డులతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్న పార్టీలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ముందుగా అమలు చేసి చూపించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంకా ఏమైనా వారికి కావాల్సి సమస్యలు ఉంటే అడగాలని అవన్నీ ఒక నివేదిక రూపంలో కేసీఆర్కు అందజేస్తే మూడోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత తీరుస్తారన్నారు. ఒక రైతు బిడ్డగా రైతు కష్టాలు మొత్తం తెలుసునని నేడు కేవలం ఒక రైతుబంధుతో 75 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చిన కేసీఆర్‌ను కాదని మాయమాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ స్టేజీలపైన మైకులు పట్టుకొని ఉపన్యాసాలు ఇస్తే ఓట్లు రావని, ఇక్కడ ఉపన్యాసాలు చెప్పిన ప్రతి ఒక్కరూ బ్యాలెట్ బాక్సులో ఓట్లు వచ్చే విధంగా క్షేత్రస్థాయిలో ప్రజల దగ్గర కష్టపడి పని చేయాలన్నారు. టికెట్ నిరాకరించినా ఎమ్మెల్యే రాములు నాయక్ తీసుకున్న నిర్ణయం పార్టీ గౌరవాన్ని పెంపొందించేలా ఉందని కొనియాడారు. మదన్ లాల్‌కు వేసే ప్రతి ఓటు కేసీఆర్కే చెందుతుందని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సర్పంచ్, ఎంపిటీసీ ఎన్నికలలో ఏ విధంగా ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం చేస్తూ కష్టపడతారో అదే మాదిరిగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పనిచేయాలన్నారు. 75 సంవత్సరాలు పరిపాలించిన ఏ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేయలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల మేనిఫెస్టో తో పాటు ప్రజలకు అవసరమైన అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మదన్ లాల్ గెలుపును రాములు నాయక్ భుజస్కందాలపై వేసుకొని గెలిపిస్తానని హామీ ఇచ్చారని, ఆ విధంగానే రాములు నాయక్, మదన్లాల్ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. గతంలో వైరా నియోజకవర్గంలో పర్యటన చేస్తుంటే పోడుపట్టాలు కావాలని ప్రజా ప్రతినిధులతోపాటు ప్రజలందరూ అడిగే వారిని, తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యధికంగా పోడు పట్టాలు పంపిణీ చేసింది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అన్నారు. కెసిఆర్ ప్రతినిధి గానే మదన్లాల్ వచ్చారని మదన్లాల్ గెలుపును పార్టీ గెలుపుగా భావించాలన్నారు. వైరా నియోజకవర్గంలో టిఆర్ఎస్ గెలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి 100 ఓటర్లకు ఒక బాధ్యుని ఏర్పాటు చేసుకొని ప్రచారాన్ని ఉదృతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ టికెట్ రాకపోయినా కేసిఆర్ నిర్ణయమే శిరోధార్యంగా కంకణ బద్ధుడినై పనిచేస్తానన్నారు. మాటలు కాదని చేతలు చేసి చూపిస్తామని రాబోయే ఎన్నికల్లో మదన్లాల్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఎవరు ఎటువంటి పొరపాట్లు చేయొద్దని, చరిత్రకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంటుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి బానోతు మదన్ లాల్ మాట్లాడుతూ స్టేజీపైన కూర్చున్న నాయకులు, కింద ఉన్న కార్యకర్తల అందరి సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా స్పందించిన రాములు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య నాయకులతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, వైరా నియోజకవర్గ బాధ్యులు మామా నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు వున్నం వీరేందర్, జడల వెంకటేశ్వర్లు, నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, కోట మైసమ్మ ఆలయ ధర్మకర్త పరస పట్టాభి రామారావు, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, హనుమకొండ రమేష్, దిశ కమిటీ సభ్యులు బానోత్ కుమార్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు భూక్య రంగారావు, సంఘం మండలాధ్యక్షుడు పాండ్యా నాయక్, గౌసుద్దీన్, పద్మావతి, ఎంపీటీసీ జడల వసంత, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలన గంగాజమున తహజీబ్‌ను తలపిస్తోంది

- హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- మజీద్‌ల అభివృద్ధి నిధుల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేసిన మంత్రులు





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01. (మనం న్యూస్): రాష్ట్రంలో కేసిఆర్ పాలన గంగా జమునా తహెజిబ్ ను తలపిస్తోందని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లక్కోర గ్రామం నియోజకవర్గ ముస్లీమ్ మైనారిటీ మజీద్‌ల అభివృద్ధి కొరకు 3 కోట్ల రూపాయల నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూదేశంలోనే నెంబర్ వన్ సెక్యులర్ లీడర్ కేసిఆర్ అన్నారు. ముస్లిం అభివృద్ధి కోసం గతంలో ఏ నాయకుడు కూడా కేసిఆర్ లాగా ఆలోచన చేయలేదన్నారు. ముస్లిం బిడ్డకు రాష్ట్ర తొలి డిప్యూటీ సీఎం, రెండో సారి హోం శాఖ మంత్రి పదవులను ఇచ్చి యావత్ తెలంగాణ ముస్లిం మైనార్టీ ప్రజలను గౌరవించారని అన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాతే ముస్లింల అభివృద్ధి జరుగుతోందన్నారు. హింసకు తావు లేకుండా. గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించి, సాధించిన రాష్ట్రాన్ని ఆనతి కాలంలోనే నెంబర్ వన్ చేసిన వ్యక్తి కేసిఆర్‌ని కొనియాడారు. బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూస్తుంటే సంతోషం కలుగుతోందని,ప్రశాంత్ రెడ్డి సాబ్ కు మద్దతుగా ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన మైనార్టీ సోదరులను చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. కేసిఆర్ అతి దగ్గరగా ఆయన మదిలో ఉండే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి అని, ప్రశాంత్ రెడ్డి లాంటి మంచి మనసున్న నాయకుడు ఉండటం బాల్కొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే గొప్ప నాయకుడు ప్రశాంత్ రెడ్డి అని కొనియాడారు. మంత్రి తండ్రి దివంగత సురేందర్ రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రశంసించారు. అభివృద్ధి చేసే ప్రశాంత్ రెడ్డి కి మైనార్టీలు మద్దతుగా నిలవాలని,రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం పిల్లలు విద్యలో ప్రపంచంతో పోటీ పడాలనేది కేసిఆర్ ఆకాంక్ష అని,ముస్లిం పిల్లలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, పైలెట్లు, సైంటిస్టులు మేదావులు ఎందుకు కాకూడదనే ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారని అన్నారు. 204 గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థి 1.25లక్షలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. బాల్కొండ, భీంగల్‌లో మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని వివరించారు. శాదిము బారక్ ద్వారా 2లక్షల మందికి 240 కోట్లు వెచ్చించారని అన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 200 కోట్లు పెన్షన్ల కింద లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేసిఆర్ కిట్ మానవీయ కోణంలో ప్రవేశ పెట్టి మహిళల పట్ల శ్రద్ధ కనబరిచారని వివరించారు. గతంలో మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, ఏ నాడు మైనార్టీల అభివృద్ధి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాత మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపారని, మైనార్టీల అభివృద్ధి కోసం కేసిఆర్ సర్కార్ విశేష కృషి చేస్తోందన్నారు. మైనార్టీ ను గుండెలో పెట్టుకొని కాపాడుకునే కేసిఆర్‌కు ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడూ మద్దతుగా నిలవాలని కోరారు. రాజ్యసభ సభ్యులు కె.ఆర్. సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. కేసిఆర్ ఎప్పుడూ మైనార్టీలకు మద్దతుగా నిలుస్తున్నారని, అభివృద్ధి వైపు నిలిచే కేసిఆర్‌కి, ప్రశాంత్ రెడ్డికి ముస్లిం సమాజం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా. మధు శేఖర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, పలువురు ముస్లిం మత పెద్దలు, రైతు నాయకుడు కోటపాటి నర్సింహా నాయుడు, ఆర్డీవో వినోద్, ఏసిపి జగదీష్ చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును పరిశీలించిన కలెక్టర్, సిపి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01. (మనం న్యూస్) : రాబోయే సాధారణ ఎన్నికలను దృష్ట్యా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఆదివారం జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీ స్ కమిషనర్ వి.సత్యనారాయణ అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాం తమైన రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్టును సంద ర్శించి క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారు. తెలంగాణ – మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం పరిశీలించి, స్థానిక అధికారులు, ప్రజాప్రతిని .దులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగ మమైన కందకుర్తి బ్రిడ్జిని పరిశీలించారు. ఈ మార్గం గుండా ఎ క్కువగా రవాణా జరిగే వస్తువులు, సామాగ్రి గురించి ఆరా తీశా రు. అంతకుముందు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాలోకి చేర్చబడిన నవీపేట మండలంలోని అభంగపట్నం పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్, సీ.పీ సంద ర్శించారు. 20 18 ఎన్నిక ల సమయంలో అవాంఛనీయ ఘటన చోటుచేసుకోగా, ప్రస్తు తం స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితి గురించి గ్రామస్తులను వాకబు చేశారు. సాధారణ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఎలాంటి ఆందోళనకర అంశాలేమి లేవని స్థానికులు కలెక్టర్ దృ ష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కందకుర్తి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా నాలుగు సరిహ ద్దు ప్రాంతా ల్లో అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అవసరమైన ప్రాంతాల్లో అంతర్ జిల్లా చెక్ పోస్టు లను నెలకొల్పి విస్తృతస్థాయిలో నిరంతరంగా తనిఖీలు నిర్వ హించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోలీస్, ఎక్సై జ్, రెవెన్యూ, ఫారెస్ట్, వాణిజ్య పన్నులు తదితర శాఖల అధికా రులు, సిబ్బంది ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద ఉమ్మడిగా తని ఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామా బాద్ – నాందేడ్ జిల్లాలకు సరిహద్దు ప్రాంతంగా ఉన్న కందకు ర్తి వద్ద ఎన్నికల సందర్భంగా ప్రత్యేక చెక్ పోస్టును ఏర్పాటు చే స్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముందస్తుగానే ఏర్పాట్లను చేప డుతున్నామని, ఎన్నికల షెడ్యూల్ జారీ అయిన మీదట సరిహ ద్దు ప్రాంతాల్లో అనునిత్యం 24 గంటల పాటు నిరంతరంగా త నిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎన్నికలను ప్రభావితం చేసేలా పొరుగు రాష్ట్రాల నుండి ఎలాం టి నిషేధిత పదార్థాలు, అక్రమ మద్యం, నగదు వంటివి జిల్లా లోకి తీసుకురాకుండా చెక్ పోస్టుల ద్వారా కట్టడి చేస్తామన్నారు. కాగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం సందర్శించి ప్రస్తుతం స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితు లను క్షేత్రస్థాయిలో పరిశీలి స్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్ర శాంత వాతావరణంలో సజావుగా ఎన్నిక లు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు జిల్లా యంత్రాంగం చే పడుతోంద ని, ప్రజలు కూడాతమవంతుసహకారం అందించాలని కోరారు.

## స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

- ధర్మానాయక్



నిజామాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 01. (మనం న్యూస్) : స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ అన్నారు. ఆదివారం 'ఏక్ తారీఖ్ – ఏక్ ఘంటా ఏక్ సాత్' స్వచ్ఛత హి సేవలో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేష న్ ఫీల్డ్ ఆఫీస్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజ్ ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి యూనిట్ల ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలోని దుబ్బా ఏరియాలో శ్రమదానం చేపట్టారు. ఈసందర్భంగా ధర్మనాయక్ మాట్లాడుతూ స్వచ్ఛతా హిసేవా ఒక గొప్ప కార్యక్రమం అని గాంధీజి కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశం నిర్మాణంలో స్వచ్ఛతా మాసోత్సవాలు ముఖ్య భూమి కను పోషిస్తున్నాయన్నారు. దేశం మొత్తం ఈ స్వచ్ఛతాహి మాసోత్సవాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచు కుంటామో అదే విధంగా ప్రతి ఒక్కరూ విధిగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తుంచుకో వాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి మాట్లాడు తూ స్వచ్ఛత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల న్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్తలేని భారతదేశం నిర్మించాలన్నారు. ప్రతీ విద్యార్థి గ్రామ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. కుమార్ స్వామి, డాక్టర్ ఎం.సునీత, డాక్టర్ బి.సుమలత, డాక్టర్ పి. రవి రాజ్, డాక్ట ర్ సతీష్ కుమార్, డాక్టర్ అంబర్ సింగ్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. ప్రభాకర్, ఎన్‌సిసి కెప్టెన్ డాక్టర్ బాబురావు, ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి వాలింటర్‌లు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఎఫ్‌పిఏఎం. ఏ. రషీద్, సిబ్బంది బాలయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి అండగా సేవ్ లైఫ్ ఫౌండేషన్



ఆర్మూర్, అక్టోబర్ 01. (మనం న్యూస్): సహాయ సహకారాలతో మానవసేవే మాధవసే వ అనే మాటకు కార్యరూపం దా లుస్తూ, ఎవరికి ఏ సహాయం వ చ్చిన తనవంతు సహాయ సహ కారాలతో ముందుండే సేవ్ లైఫ్ ఫౌండేషన్ మరోసారి తన సేవా దృ క్పథాన్ని చాటుకుంది. దానికి నిదర్శనం ఆర్మూర్ పట్టణానికి చెందిన బచేవాళ్ల రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆర్థిక ఇ బ్బందులతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు ప్రభాస్, ఆయన బృందం వారి ఇంటికి వెళ్లి బి య్యం నెలకు సరిపడా వంట సామాగ్రి కొంత నగదును అందించి సేవాభావాన్ని చాటుకుంది. వారి ఆర్థిక పరిస్థితిని గుర్తించి స హా యం అందించిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్... అడ్డగోలుగా మాట్లాడొద్దు

- మీ భాష, ప్రవర్తన ఇకనైనా మార్చుకోండి
- పదేళ్లలో ఒక్క బహుళార్థక సాధక ప్రాజెక్టును కట్టారా..?
- సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు
- రాబోయే ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని వెల్లడి



ఖమ్మం, అక్టోబర్ 01. (మనం బ్యూరో) : కేటీఆర్ చదువుకున్న వ్య క్తి, కొంచెం ప్రపంచ జ్ఞానం తెలిసిన వారు, సంస్కారయుక్తంగా మాట్లాడుతారని నిన్న ఖమ్మం వచ్చినప్పుడు ఆశించాం. ఆయన భాష సంస్కార యుక్తంగా లేకపోవడం విచారకరం. 150 సంవత్సరాలు నిండిన కాంగ్రెస్ పార్టీకి వారంటీ లేదంట, ముసలి నక్క ఏం చేస్తుందని కేటీఆర్ మాట్లాడ టం ఏం భాష?, అడ్డగోలుగా మాట్లాడొద్దు, భాష, ప్రవర్తన మార్చుకోవా లని మంత్రి కేటీఆర్‌కు సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు పలికారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం వచ్చి మీటింగ్ పెట్టిన మీరు ప్రజలకు ఏం చేస్తారు? మీ విధానాలు ఏంటి? ఏం చేయబోతున్నారు? చెప్పకుండా అనవసర భాషను ప్రయోగించి సంస్కారం పోగొట్టుకున్నారని విమర్శించారు. ఖమ్మం పర్యటన చేయడానికి మీకు భయం పట్టుకున్నది అందుకనే విపక్ష పార్టీల నాయకులను పోలీసు లతో ముందస్తు గృహనిర్బంధం చేయించి, నువ్వు ఒక్కడివే పోలీసుల మధ్యన పర్యటన చేయడం నీకు ఎంత భయం ఉందో కనిపించిందన్నారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు వచ్చిన రోడ్డును అడిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేసిందో. ఏంటో చెప్పేది. మీపాలనలో ఇన్నాళ్లు ఉండి ఉంటే నువ్వు ఖమ్మం రావడానికి ఎద్దుల బండిలో నెల రోజులు పట్టేది. పదేళ్లలో ఒక్క రోడ్డునైనా మీరు బాగు చేశారా? పదేళ్ల పరిపాలనలో బహుళ ప్రాజెక్టు ఒకటైన కట్టారా? ప్రజలకు పనికొచ్చే పరిశ్రమలు పెట్టారా? ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటైన పూర్తి చేశారా? త్రిబుల్ ఐటీ ఏర్పాటు చేశారా? సంపద అంతా ఏం చేశారు? ఎటు పోయింది?గుండు సూది ఉత్పత్తి చేయలేని దేశాన్ని చంద్రమండలానికి రాకెట్లు, శాటిలైట్స్ పంపించి స్థాయికి అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోవద్దన్నారు. అమెరికాతో సైన్స్‌లో పోటీపడి స్థాయికి దేశాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా కంప్యూటర్ విప్లవం తీసుకొచ్చాం, అమెరికా అగ్రరాజ్యంలో ఉన్న ఐటీ కంపెనీలకు సీఈవోలుగా నేడు భారతీయులు ఉన్నారంటే దానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. తినడానికి తిండి దొరకని కరువు పరిస్థితుల నుంచి దేశంలో ఆకలి చావులు లేకుండా చేయడానికి హరిత విప్లవం తీసుకువచ్చి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి ప్రపంచానికి ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకువెళ్లింది కాంగ్రెస్ మాత్రమేనన్నారు. శ్వేత విప్లవం, నీలి విప్లవం పంచవర్ష ప్రణాళికలు మిశ్రమ ఆర్థిక విధానాలు తీసుకువచ్చింది కాంగ్రెస్ పారీ కాదా అని ప్రశ్నించారు. దేశ సంపద ప్రైవేటు వ్యక్తులకు వెళ్లకుండా కాపాడి, సంపద ప్రజలకు చెందే విధంగా చేశాం. దేశంలో భూ సంస్కరణలు తీసుకొచ్చాం. మీ లాంటి దొరలు భూములను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడిస్తుంటే భూములను పేదలకు పంచి భూములపై వాటా కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఉత్పత్తి రంగాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాం, బ్యాంకులను జాతీయ చేసి గొంగడి వేసుకున్న వారు సైతం బ్యాంకు మెట్లు ఎక్కి రుణాలు పొందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 20 సూత్రాలు తెచ్చి పేదల బతుకుల కావలసిన అవసరాలు తీర్చింది తమ పార్టీయేనన్నారు. ఈరోజు దేశం సుభిక్షంగా సైన్స్, టెక్నాలజీ, విద్యా వ్యవస్థలు ఇరిగేషన్ ప్రాజెక్టులు త్రిబుల్ ఐటీ, సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ వేసిన పునాదులు వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా నియంతృత్వంగా వ్యవహరించి ఉంటే రాజకీయంగా మీలాంటి వాళ్ళు ఈ దేశంలో పుట్టి ఉండే వారే కాదన్నారు. ప్రశ్నించే ప్రజలు ఉండాలి. ప్రజాస్వామ్యం ఉండాలి. అని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ.ప్రజలు ఇచ్చే వినతులు చదివి సమాధానం చెప్పే ధైర్యం ఉండాలి. ప్రజల నుంచి వినతులు తీసుకున్న ధైర్యమే లేకపోతే ఎలా కేటీఆర్? గృహ నిర్బంధం చేసి మైక్ ఉందని నోటికి వచ్చి మాట్లాడి వెళ్ళిపోతే ఎలా? అని ప్రశ్నించారు. పోలీసులు, మిగతా ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల ధన మాణా ప్రాణాలు కాపాడటానికి ఉండాలే తప్ప మీకు రక్షణ ఇవ్వడానికి కాదు. మీరు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఆగ్రహం నుంచి తప్పించుకోవడానికి పోలీసులను అడ్డుగా పెట్టుకోవడం సరికాదన్నారు. ఈ పది సంవత్సరాల పాలనలో వ్యవస్థలు కూల్చారు. సంస్థలను నాశనం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రజల ఆస్తులను అప్పనంగా అమ్మేస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాలు అమ్ముతున్నారు. అడిగితే కేసులు. ప్రశ్నిస్తే వేధింపులు. ఇదేనా మీ బంగారు పాలన? కేటీఆర్. ఇకనైనా మీ భాష మార్చుకోండి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మీ భాష మీ ప్రవర్తన ను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణలోని 80 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు భయపడిపోయి వారంటీ లేదంటున్న కేటీఆర్, బిఆర్ఎస్ పాలకులకే రాష్ట్రంలో ఇక వారంటీ లేకుండా ప్రజలు చేస్తారన్నారు. దళితులకు మూడెకరాలు, దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో వారంటీ లేకుండా ప్రజలు చేయబోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలు ప్రకటించడానికి ముందే మేధో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వం సమిష్టిగా కూర్చొని బడ్జెట్ పై లెక్కలు వేసి లోతైన అధ్యయనం చేసిన తర్వాతనే అమలుకు సాధ్యం కాబట్టే ఆరు గ్యారెంటీలు ప్రకటించామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు చెందడానికి ఇష్టపడని బిఆర్ఎస్ పాలకులు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రం తెచ్చుకున్నదే ప్రజలు బాగుపడాలని, అందుకే ప్రజల సంపద ప్రజలకు చెందడానికి ఈ ఆరు గ్యారంటీలు ప్రకటిస్తే మీకు కలుగుతున్న బాధ ఏంటో సూటిగా చెప్పాలన్నారు. ఎన్ని మీటింగ్లు పెట్టిన పోలీసులతో ఎంత నిర్బంధం చేసినా ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తారన్నారు. బిఆర్ఎస్ పాలకుల బెదిరింపులకు ప్రజలు భయపడరని, గొర్రెల వద్ద తోడేళ్ళను కాపలా పెట్టినట్టు అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ ప్రజలు కేటీఆర్ కు గొర్రెలు, మేకల్లా కనిపిస్తున్నారా? తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన యోధులు, తెలివైన ప్రజలను గొర్రెలు మేకలతో పోల్చిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ పార్టీ ఆవగింజంత. దేశంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీ. బిఆర్ఎస్‌తో కాంగ్రెస్‌ను పోల్చితే ఎట్లా? ఏ రాష్ట్ర అవసరాలు ఆ రాష్ట్రానికి ఉంటాయి. అక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగానే పరిపాలన చేయాలి. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హెడ్ క్వార్టర్ హైదరాబాద్ ప్రగతి భవనే కదా! సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను వారి ఎమ్మెల్యేలు ప్రకటిస్తున్నారా? లేక వారి సొంతంగా నియోజకవర్గ కేంద్రాలలో నిర్ణయాలు తీసుకొని ప్రకటిస్తున్నారా? ఈ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడం విచారకరమన్నారు. గత ఎన్నికల అప్పుడు వివిధ రాష్ట్రాలకు డబ్బులు పంపించిన చరిత్ర మీకు ఉంది. కాంగ్రెస్‌కు ఆ చరిత్ర తెలియదు. కాంగ్రెస్ వ్యక్తుల చుట్టూ తిరుగదు. సిద్ధాంతం, పార్టీ, చుట్టూ తిరుగుతుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను చూసి ఓట్లు వేస్తారు. ఎవరో ముఖ్యమంత్రి అవుతారని ఓట్లు వేయరు. ప్రజలను అపహస్యం చేసే పని కాంగ్రెస్ ఎప్పటికీ చేయదుచేవెళ్ల డిక్లరేషన్‌లో తమ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే దళిత కుటుంబాలకు 15 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం బడ్జెట్లో 30% నిధులను దళిత, గిరిజనులకే కేటాయించి ఖర్చు పెడితే మేము ప్రకటించిన వాటికి నిధుల సమస్యనే ఉండదు. ప్రతి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పది మందికిపైగా ఆశావాహులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొత్త, పాత కలయిక, పార్టీకి లాయల్టీ, సామాజిక న్యాయం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లోతైన చర్చ చేసిన తర్వాత అభ్యర్థులను ఎంపిక చేస్తుంది అధిష్టానం త్వరలో ప్రకటిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భావజాలం నమ్మి సేవ చేసిన వారిని ఎవరిని పార్టీ వదులుకోదు. వారిని గౌరవిస్తాం. సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశంలో మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కూటమిలో ఉన్న వామపక్షాలతో రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి చర్చలు జరుగుతున్నాయన్నారు. బావ సారూప్యత కలిగిన పార్టీలు కాంగ్రెస్తో కలిసి వచ్చే పార్టీలతో కచ్చితంగా పొత్తులు పెట్టుకుంటామన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలోకి వెళ్లకుండా ఉండటానికి సీఎం కేసీఆర్ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించారు కానీ కాంగ్రెస్కు అలాంటి సమస్య లేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పిసిసి సభ్యులు మహ్మాద్ జావేద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజి నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్, మైనారిటీ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మద్ది వీరారెడ్డి పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమం సంరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 1 (మనంప్రతినిధి): వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యతని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా స్త్రీ శిశు సంక్షేమం, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులకు కుటుంబపరంగా, సామాజిక పరంగా అండగా ఉండాలని చెప్పారు. సర్వస్వాన్ని త్యజించి తమ సంతానాన్ని ఉన్నత స్థితికి చేరాలన్న సంకల్పంతో అహర్నిశలు కష్ట పడతారని చెప్పారు . చాలా మంది వృద్ధాప్యంలో సంతానం నిర్లక్ష్యం వల్ల ఆలనా , పాలన కరువై దర్భురమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని అలాంటి వారికి వయోవృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం అండగా ఉంటామని చెప్పారు . సంరక్షణలో ఎలాంటి వివక్షతకు , ఇబ్బందులకు గురైన తక్షణమే సంబంధిత శాఖ దృష్టికి తీసుకువస్తే చట్ట పరంగా వారికి దక్కాల్సిన హక్కులు, బాధ్యతలు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. వయోభారంలో ఉన్న వృద్ధుల సంక్షేమం , సంరక్షణ , సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు . వయోవృద్ధులు మన సంపద అని , వారి అమూల్యమైన వారి అనుభవాలు , ఆలోచనలు నేటి తరాలకు ఎంతగానో ఉపయోగమని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టాన్ని తెచ్చినట్లు ఆయన చెప్పారు. గత దశాబ్దికాలంలో సంబవించిన సామాజిక, ఆర్థిక మార్పులు, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటంతో వలసలు పెరగడం, ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా మారడం, తరువాతి తరాలకు పెద్దవారితో సాన్నిహిత్యం లోపించడంతో పిల్లలకు పెద్దల ప్రాధాన్యతలు ఎంతో తెలియకపోవడం , చాలా మంది వృద్ధులు తమ పిల్లల నిరాదరణకు , నిర్లక్ష్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో , ఒంటరితనంతో ఎన్నో అవమానాలను భరిస్తూ కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని , జీవిత భాగస్వామిని కోల్పోయిన వారు , పిల్లలు లేని వారి పిరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. అయితే వృద్ధులకోసం కొన్న ప్రత్యేక చట్టాలున్నాయని , వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని ఆయన స్పష్టం చేశారు. పెద్దవారికి అవసరమైన పోషణ, సంరక్షణ విసయాలలో సులభమైన వేగవంతమైన న్యాయాన్ని అందించేందుకు సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు కృషి చేస్తున్నాయని, మీ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు . వయోవృద్ధులకు ఈ చట్టాలను గురించి తెలియకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల ఎన్నో సమస్యలతో నిస్సహాయంగా బాధపడుతున్నారని, అలాంటి వారికి మనందరం అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వయోవృద్ధులను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ మధుసూదనాజు, మహిళా శిశు, వయోవృద్ధులు , వికలాంగుల సంక్షేమ అధికారి విజేత, సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ అధ్యక్షులు టి సత్యనారాయణ, కృష్ణయ్య, పిఎన్ రెడ్డి, జి.భూషణ్, వెంకటేశ్వరావు, సందీప్, యూసఫ్, శేషు, రిటైర్డ్ గెజిటెడ్ సంఘ అధ్యక్షులు పాపయ్య , వడ్డుగూడెం సంక్షేమ సంఘ అధ్యక్షులు శివప్రసాద్ , యార్లగడ్డ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణశాఖ నిధులకు సంరక్షకుడు

- దేశంగా ఎదగాలంటే బలమైన సాయుధ దళాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉంది
- రక్షణశాఖ ఆర్థిక వనరులను త్రివిధ దళాలు సమర్థంగా వినియోగించుకోవాలి: రాజ్‌నాథ్
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్..



న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : భారతదేశం 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే బలమైన సాయుధ దళాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రక్షణశాఖ ఆర్థిక వనరులను త్రివిధ దళాలు సమర్థంగా వినియోగించుకోవాలని చెప్పారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 276వ వార్షిక దినోత్సవ వేడుకల్లో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ డిజిటల్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. డీఏడీని రక్షణ శాఖ నిధులకు సంరక్షకుడిగా అభివర్ణించిన ఆయన... ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించి, వెంటనే సమీక్షించగలిగేలా అంతర్గత నిఘా యాంత్రాంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల కేవలం సమస్యలు త్వరగా పరిష్కారం కావడమే కాకుండా ప్రజలకు రక్షణ వ్యవస్థపై నమ్మకం కలుగుతుందని చెప్పారు. 'మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరాలంటే.. కచ్చితంగా బలమైన సాయుధ బలగాలను, రక్షణ పరికరాలను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. దీనికోసం అందుబాటులో ఉన్న రక్షణశాఖ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలి. డిమాండ్, సర్వీసు, నిధుల మధ్య సమతూకం పాటించాలి'' అని రాజ్నాథ్ తెలిపారు. మార్కెట్లోని వివిధ అంశాలను పరిశోధించి, అధ్యయనం చేయగలిగిన అధికారులను గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనికోసం అంతర్గత స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని డీఏడీకి రాజ్నాథ్ సూచించారు. అత్యంత పారదర్శకతతో, సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించే దిశగా సంస్థ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. రక్షణశాఖకు సంబంధించి ఆర్థిక సలహాలను అందించే క్రమంలో డీఏడీ అధికారులు ముఖ్యంగా రెండు అంశాలను గుర్తుంచుకోవాలని రాజ్నాథ్ సూచించారు. ఏదైనా పరికరంగానీ, టెక్నాలజీగానీ కొనుగోలు చేయాల్సి వస్తే.. అది ఎంతవరకు అవసరం? ఎంత వరకు ఖర్చు చేయొచ్చు? అనే అంశాలపై డీఏడీ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. అదే ప్రొడక్ట్ వేరేచోట తక్కువ ధరకే దొరుకుతున్నట్లయితే, కచ్చితంగా ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. స్టాండింగ్ కమిటీలు దీనికి ఉపకరిస్తాయని రాజ్‌నాథ్ చెప్పారు. పెద్దపెద్ద బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అంతర్గత పరిశోధన బృందాలను ఏర్పాటు చేస్తాయని, వాటిలాగే మార్కెట్‌ను శోధించేందుకు డీఏడీ కూడా తమ సంస్థలో ఒక బృందాన్ని అభివృద్ధి చేయాలని రాజ్నాథ్ సూచించారు.

# రామ్‌లీలా మైదానం జనసంద్రం..

- ఓపీఎస్ పునరుద్ధరణకు కదం తొక్కిన ఉద్యోగులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం జనసంద్రాన్ని తలపించింది. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ.. నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్ పెన్షన్ స్కీమ్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓపీఎస్ పునరుద్ధరణకు కేంద్రం ఆమోదించినట్లయితే.. ఆ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై ఉండబోదని తాము బలంగా విశ్వసిస్తున్నట్లు ఎన్ఎంఓపీఎస్ నాయకుడు విజయ్కుమార్ బంధు తెలిపారు. కేంద్రప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే, లోక్సభ ఎన్నికలకు ముందే.. 'ఓట్ ఫర్ ఓపీఎస్' పేరుతో దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎన్ఎంఓపీఎస్ హెచ్చరించింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, బహుజన్ సమాజ్వాదీ పార్టీ ఎంపీ శ్యామ్సింగ్‌తోపాటు పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలు ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది. రామ్లీలా మైదానంలో ఉద్యోగుల ఆందోళనలకు ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ మద్దతు పలికారు. ఢిల్లీలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా నిరసనకారులకు మద్దతు పలికింది. దేశానికి సేవ చేసే కార్మికులను గౌరవించేలా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు అధికార ఎక్స్ (ట్విటర్)ఖాతాలో పోస్టు చేసింది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతానికి ఐదు రాష్ట్రాలు ఓపీఎస్ను అమలు చేయాలని నిర్ణయించాయి. ఇందులో రాజస్థాన్, ఛత్తీస్గఢ్, ఝార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి. అయితే, తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని పశ్చిమ్బెంగాల్ ప్రభుత్వం మాత్రం ఓపీఎస్ను మాత్రమే అమలు చేస్తోంది.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఈ రాత్రి నిద్ర పట్టదు



మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (మనం న్యూస్): చెప్పింది చేసే ప్రభుత్వం రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని.. ఈ ఎన్నికల తర్వాత ఆ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు వేదికగా శాసనసభ ఎన్నికల సమర శంఖాన్ని బీజేపీ పూరించింది. 'పాలమూరు ప్రజాగర్జన' బహిరంగ సభలో పాల్గొని ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారానికి నాంది పలికారు. మహబూబ్‌నగర్‌లో తొలుత అధికారిక కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఓపెన్టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ రెండో వేదికైన 'పాలమూరు ప్రజాగర్జన' బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి మహిళలు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.

### తెలంగాణ ప్రజలకు ఇవాళ శుభదినం

అనంతరం పాలమూరు ప్రజలకు నమస్కారాలు అంటూ ప్రధాని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం ఏర్పడుతుందని బీజేపీ శ్రేణులకు భరోసా కల్పించారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ శుభదినం. రాష్ట్రంలో రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించాం. కేంద్రం చేపట్టే ప్రాజెక్టులతో ప్రజలకు భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ బీజేపీకు అండగా నిలుస్తున్నారు. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీను బలపర్చారు. ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే.. తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటున్నదని స్పష్టంగా అర్థమవుతోంది. తెలంగాణ ప్రజలు అవినీతి రహిత ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం ఏర్పడుతుంది'' అని మోడీ అన్నారు.

### మజ్లీస్ చేతిలో బీఆర్ఎస్ సర్కార్

బీఆర్ఎస్ సర్కారు మజ్లీస్ చేతిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. ప్రభుత్వాన్ని నడిపే కారు స్టీరింగ్ ఎవరిచేతుల్లో ఉందో ప్రజలకు తెలుసన్నారు. కరప్షన్, కమీషన్లకు పేరుగాంచిన ఆ రెండు కుటుంబాలు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. సామాన్య ప్రజల గురించి ఆ కుటుంబాలకు ఎలాంటి ఆలోచన లేదన్నారు. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు మాదిరిగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. ఆ కంపెనీలో డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ అన్ని పదవులు ఆ కుటుంబ సభ్యులవేనని ఎద్దేవా చేశారు. కొన్ని అవసరాల కోసం కొందరిని సహాయకులుగా నియమించుకున్నారని విమర్శించారు. బీజేపీపై ప్రజల ప్రేమ చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు.

### ధీరవనితలు పుట్టిన గడ్డ

రాణి రుద్రమదేవి వంటి ధీరవనితలు పుట్టిన గడ్డ మనది. మహిళల గొంతు చట్టసభల్లో మరింత గట్టిగా వినిపించే రోజులు వస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ల చట్టంతో చట్టసభల్లో మహిళల సంఖ్య మరింత పెరుగుతుంది. మహిళలు ఇల్లు కట్టుకుంటే కేంద్రం పీఎంఏవై నిధులు ఇస్తోంది. బీజేపీ ప్రభుత్వం 9 ఏళ్లలోనే తెలంగాణలో 2500 కి.మీ హైవేలు నిర్మించింది. ఎలాంటి గ్యారంటీ లేకుండా ముద్ర బ్యాంకు ద్వారా వీధివ్యాపారులకు రుణాలు ఇస్తున్నాం. 2014కు పూర్వం ధాన్యం కొనుగోళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,400 కోట్లు మాత్రమే ఇచ్చింది. బీజేపీ ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోళ్లకు రూ.27 వేల కోట్లు ఇస్తోంది. తెలంగాణ రైతులను రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తోంది. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి లబ్ధిపొందిన సర్కారు ఆ తర్వాత రైతులను విస్మరించింది. పీఎం కిసాన్ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి ఎరువుల కొరత తీర్చాం అని మోడీ వివరించారు.

### తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన వర్సిటీ: ప్రధాని మోడీ

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రధాని మాట్లాడారు. కరోనా తర్వాత పసుపు గొప్పదనం ప్రపంచానికి తెలిసింది. పసుపుపై పరిశోధనలూ పెరిగాయి. తెలంగాణలో పసుపు రైతుల సంక్షేమానికి మేం కట్టుబడి ఉన్నాం. ఇక్కడ పసుపు బోర్డు ఏర్పాటుతో రాష్ట్ర పసుపు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని ప్రధాని వెల్లడించారు.



అలాగే రాష్ట్రానికి కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. రూ.900 కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క- సారక్క ట్రైబల్ యూనివర్సిటీ పేరుతో దీనిని ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో పండగల సీజన్ మొదలైంది. తెలంగాణలో ఇవాళ రూ.13,500 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. కేంద్రం చేపట్టిన ఈ పనులతో ఎంతో మందికి ఉపాధికి కలుగుతుంది. తెలంగాణలో ఎన్నో జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాం. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చుకున్నాం. హైవేల నిర్మాణంతో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగింది. దేశంలో నిర్మించే 5 టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించాం. హన్మకొండలో నిర్మించే టెక్స్‌టైల్ పార్క్‌తో వరంగల్, ఖమ్మం ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులతో మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ మధ్య అనుసంధానం పెరుగుతుంది అని మోడీ వెల్లడించారు.



## జాతికి అంకితం

తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోదీ వరాల జల్లు కురిపించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వరంగల్ - ఖమ్మం - విజయవాడ హైవే పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

ఆ తర్వాత కృష్ణపట్నం-హైదరాబాద్ మల్టీ ప్రొడక్ట్ పైప్లైన్ను ప్రారంభించారు. అటు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కొత్త భవనాలు ప్రారంభించారు. హసన్-చర్లపల్లి హెచ్పీసీఎల్ ఎల్పీజీ పైప్ లైన్‌ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. దీంతో పాటు సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిని జాతికి అంకితం చేశారు. మొత్తం రూ. 13,500 అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు చేశారు.

### మోదీ చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇవే..

నాగ్‌పూర్-విజయవాడ ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించి రూ.6400 కోట్ల రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన

హైదరాబాద్ వైజాగ్ కారిడార్‌కు సంబంధించిన ఎన్‌హెచ్-365బిబి రహదారి ప్రాజెక్ట్‌లో 59 కి.మీ పొడవు గల సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లేనింగ్‌లకు రూ.2460 కోట్ల భారతమాల పరియోజన కింద అభివృద్ధి చేయబడిన రహదారి ప్రారంభం

రూ.500కోట్లతో '37 కిలో మీటర్ల జక్లెయిర్-కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు శంకుస్థాపన

కర్ణాటకలోని హాసన్ నుండి చెర్లపల్లి వరకు ఆయిల్ అండ్ గ్యాస్ పైప్లైన్ ప్రాజెక్టుకు రూ.2710 కోట్లతో శంకుస్థాపన

కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క రూ.1940 కోట్ల మల్టీ-ప్రొడక్ట్ పెట్రోలియం పైప్లైన్‌కు శంకుస్థాపన

హైదరాబాద్ యూనివర్సిటీలో ఐదు కొత్త భవనాలను ప్రారంభం..


## ప్రధాని వస్తే సీఎం కలవట్లేదు: కిషన్ రెడ్డి

రాష్ట్రంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ వస్తే, సీఎం కేసీఆర్ కలవటం లేదు. తెలంగాణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి.. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేయడానికి వస్తే వాటికి హాజరవ్వడానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎంకు తీరిక లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధిపట్ల చిత్త శుద్ధి లేదని.. వాళ్లకు ఎంతసేపు ఓటు బ్యాంకు రాజకీయాలు కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి విమర్శించారు. తెలంగాణ చరిత్రలో ఇవాళ మర్చిపోలేని రోజన్నారు. కోట్లాది మంది పూజించే వనదేవతలు సమ్మక్క-సారక్క పేరుతో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుండటం సంతోషకరమన్నారు. జాతీయ పసుపు బోర్డు ప్రకటించిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పసుపు రైతులు పసుపుబోర్డు కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని, దశాబ్దాల నాటి కలను మోడీ సాకారం చేశారన్నారు. దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి ముఖ్యమంత్రి లేరు, ఇలాంటి ప్రభుత్వం లేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ట్రిబుల్ ఆర్ రోడ్డు ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. రూ. 26వేల కోట్లతో ట్రిబుల్ ఆర్ రోడ్డును నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ ట్రిబుల్ ఆర్ రోడ్డు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాలతో అనుసంధానం చేస్తూ దీన్ని నిర్మించబోతున్నామన్నారు. తెలంగాణలో రూ.13 వేల 500 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయబోతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గత 9 సంవత్సరాలుగా తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి లక్ష 20వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందని కిషన్ రెడ్డి తెలిపారు. రూ.6400 కోట్లతో ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రోడ్డును నిర్మాస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. భారతమాల ప్రాజెక్ట్ కింద ఖర్చు రూ.2460 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని చెప్పారు. కృష్ణపట్నం- హైదరాబాద్ మల్టీ పొడక్ట్ పైప్ లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి కోసం రూ.85వేల కోట్లతో కొత్తగా ప్రాజెక్ట్ ప్లానింగ్ చేస్త్నున్నామని.. ఇప్పటికే రైల్వేల అభివృద్ధికి రూ.32 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వం సహకారం అందించిందని కిషన్ రెడ్డి తెలిపారు.

# అభ్యర్థుల నేర చరిత్రను.. పత్రికా ప్రకటనల్లో వెల్లడించాలి


- కేంద్ర ఎన్నికల సంఘం

జైపూర్, అక్టోబర్ 1 : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోన్న వేళ.. సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఈసీ బృందం మూడు రోజులపాటు రాజస్థాన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ఓటింగ్‌ను మరింత సులభతరం చేయడంతోపాటు ఓటింగ్ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అదే విధంగా పౌరులు తప్పనిసరిగా ఓటు వేయాలనే విషయంపై తమవద్ద ఎటువంటి ప్రతిపాదన లేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నేర చరిత్రను పత్రికా ప్రకటనల్లో బహిరంగ పరచాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)పేర్కొన్నారు. అంతేకాకుండా అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేశారనే కారణాలను రాజకీయ పార్టీలు కూడా వివరించాలన్నారు. తప్పుడు అఫిడవిట్లు, కులాలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, ఎన్నికల తాయిలాలు, ఓటర్లకు నగదు, మద్యం పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధులతోపాటు 40శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న వారు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించే సౌలభ్యాన్ని రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కల్పిస్తామన్నారు.




తప్పనిసరి ఓటింపు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఎన్నికల సంఘం ముందు అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. రాజస్థాన్‌లో ఈ ఏడాది చివరి నాటికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తికావాల్సి ఉంది. దీంతో సీఈసీ రాజీవ్కుమార్తోపాటు మరో ఇద్దరు కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ల బృందం మూడురోజుల పాటు అక్కడ పర్యటించింది. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసింది. ఎన్నికల సమయంలో సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం, నగదు సరఫరాపై భద్రతా సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని ఎన్నికల సంఘం రాజస్థాన్ అధికారులను ఆదేశించింది. ఇదిలాఉంటే, అక్టోబర్ 3 నుంచి ఈసీ బృందం తెలంగాణలోనూ పర్యటించనుంది.

## రూ.300 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్.. ఇద్దరి అరెస్టు



జమ్మూ, అక్టోబర్ 1 : జమ్మూ కశ్మీర్‌లో డ్రగ్స్ ముఠాగుట్టు రట్టయింది. రాంబన్ జిల్లాలో పెద్ద ఎత్తున డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా కొకైన్ను సీజ్ చేశారు. మొత్తం 30 కిలోల కొకైన్ పట్టుపడగా.. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ రూ.300 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యవహారంలో ఇద్దరు పంజాబీలను అరెస్టు చేశారు. డ్రగ్స్ ముఠా కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిలోని బెనీహాల్ వద్ద శనివారం రాత్రి 10.30గంటల సమయంలో ఓ వాహనాన్ని అడ్డుకున్నారు. తనిఖీ చేయగా.. అందులో భారీగా డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు. శనివారం రాత్రి రైల్వే చౌక్ బానీహాల్ వద్ద ఓ వాహనం కశ్మీర్ నుంచి వస్తుండగా పట్టుకున్నారు. ఇది చాలా హైగ్రేడ్ కొకైన్ అని, దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.300 కోట్లు ఉంటుందని జమ్మూ జోన్ ఏడీజీపీ ముకేశ్ సింగ్ వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## సెమీ ఫైనల్లో ఓటమి..
## కాంస్యంతో సరిపెట్టుకున్న నిఖత్ జరీన్




భారత బాక్సర్ నిఖత్ జరీన్ సెమీ ఫైనల్లో ఓడిపోయింది. బాక్సింగ్లో స్వర్ణ పతకం సాధించాలన్న భారత్ ఆశలు ఆవిరయ్యాయి. 50 కేజీల విభాగంలో ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్లో నిఖత్ జరీన్ థాయ్లాండ్ బాక్సర్ చేతిలో ఓడిపోయింది. ఈ మ్యాచ్లో భారత వెటరన్ నిఖత్ జరీన్ 2-3 తేడాతో ఓటమి పాలైంది. దీంతో బాక్సింగ్లో స్వర్ణ పతకం సాధించాలన్న భారత్ కల చెదిరిపోయింది. అయితే నిఖత్ జరీన్ ఓడిపోయినా కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఆసియా క్రీడలు 2023లో భారత్కు ఇది 43వ పతకం. నిఖత్ జరీన్ ఓటమి టోర్నీకి పెద్ద తలకిందులైంది. అంతకుముందు శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ జోర్డాన్కు చెందిన హనన్ నాజర్ను ఓడించి సెమీ ఫైనల్స్కు చేరుకుంది. ఈ విజయం తర్వాత.. నిఖత్ జరీన్ కూడా పారిస్ ఒలింపిక్స్ 2024 కోసం తన కోటాను బుక్ చేసుకుంది. ఆ మ్యాచ్లో చాలా దూకుడుగా ఆడి.. మూడు నిమిషాల రౌండ్లో తమ ప్రత్యర్థి ఆటగాడిని కేవలం 53 సెకన్లలో ఓడించింది. కానీ ఈ మ్యాచ్ లో 2-3తో థాయ్ బాక్సర్ చేతిలో ఓడిపోయింది. ఈ మ్యాచ్లో గెలిచి నిఖత్ జరీన్ బంగారు పతకాన్ని గెలుచుకోవడంలో విజయవంతమవుతుందని అందరు నమ్మారు. కానీ భారతీయ ఆశలకు పెద్ద దెబ్బ తగిలింది. క్వార్టర్ ఫైనల్లో జోర్డాన్కు చెందిన హనన్ నాసర్ను ఓడించి సెమీ-ఫైనల్లోకి ప్రవేశించినప్పటికీ.. సెమీస్ లో నిరాశపరిచింది.

## సెమీ-ఫైనల్స్‌కు భారత మహిళల హాకీ జట్టు..




చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శన చూపించింది. దక్షిణ కొరియా మహిళల జట్టుతో జరిగిన కీలకమైన మ్యాచ్లో.. భారత జట్టు మ్యాచ్ను 1-1తో డ్రాగా ముగించింది. దీంతో భారత మహిళల జట్టు సెమీఫైనల్లో చోటు ఖాయం చేసుకుంది. పూల్-ఎలో.. భారత మహిళల జట్టు 7 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. భారత జట్టు పూల్లో హాంకాంగ్ మహిళల జట్టుతో చివరి మ్యాచ్ ఆడనుంది. ప్రస్తుతం భారత జట్టు, దక్షిణ కొరియా రెండూ చెరో 7 పాయింట్లతో ఉండగా.. గోల్స్ పరంగా టీమిండియా వారి కంటే ముందుంది. హాంకాంగ్తో జరిగే మ్యాచ్ భారత మహిళల హాకీ జట్టుకు పెద్ద కష్టం కాదు. ఎందుకంటే హాంకాంగ్ జట్టు తన మొదటి మూడు మ్యాచ్లో ఓటమిని చవిచూసింది. ఇక ఈ మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే.. ఆట 12వ నిమిషంలో దక్షిణ కొరియా జట్టు తొలి గోల్ చేయడంతో భారత జట్టుపై ఒత్తిడి తెచ్చింది. ఆ తర్వాత.. భారత్ మూడో క్వార్టర్లో పునరాగమనం చేసి దీప్ గ్రేస్ చేసిన అద్భుతమైన గోల్తో మ్యాచ్ను 1-1తో సమం చేసింది. ఇక్కడి నుంచి మ్యాచ్ ముగిసే వరకు ఇరు జట్లు గోల్ చేసేందుకు పలు ప్రయత్నాలు చేసినా ఎవరూ సఫలం కాకపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మరోవైపు ఆసియా క్రీడలు 2023లో.. ఇప్పటివరకు భారత్ మొత్తం 42 పతకాలను గెలుచుకుంది. అందులో 11 బంగారు పతకాలు, 16 రజతాలు, 15 కాంస్య పతకాలు ఉన్నాయి. సాయంత్రం జరిగే అథ్లెటిక్స్ ఈవెంట్లో భారత్ మరిన్ని పతకాలు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు.

## ఆసియా క్రీడల్లో
## భారత్‌కు మరో రెండు స్వర్ణాలు



ఆసియా క్రీడల్లో భారత్ పసిడి పంట పండిస్తుంది. తాజాగా భారత్ ఖాతాలో మరో రెండు గోల్డ్ మెడల్స్ చేరాయి. 3000 మీటర్ల స్టీపుల్చేజ్, షాట్‌పుట్ విభాగాల్లో గోల్ మెడల్స్ వచ్చాయి. 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో భారత క్రీడాకారుడు అవినాశ్ సాబ్లే స్వర్ణం సాధించాడు. దీంతో ఆసియా క్రీడల్లో 3000 స్టీపుల్‌చేజ్‌లో స్వర్ణం సాధించిన మొదటి భారతీయుడిగా అవినాశ్ సాబ్లే చరిత్ర లిఖించాడు. 29 ఏళ్ల అవినాష్ సాబ్లే 8:19.50 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. 2018 జకార్తా గేమ్స్లో ఇరాన్కు చెందిన హోస్సేన్ కెహానీ నెలకొల్పిన 8:22.79 సెకన్ల ఆసియా రికార్డును అతను బద్దలు కొట్టాడు. అవ్నిషా కంటే ముందు.. సుధా సింగ్ 2010 గ్వాంగ్జౌ ఆసియా క్రీడల్లో మహిళల 3000 మీటర్ల స్టీపుల్చేజ్ ఈవెంట్లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇక షాట్పుట్లో భారత 'బాహుబలి' తేజిందర్పాల్ సింగ్ తూర్ స్వర్ణం సాధించాడు. అందరి కన్నా ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలిచాడు. ఆసియా క్రీడల్లో తజిందర్పాల్ సింగ్ వరుసగా రెండోసారి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంతకుముందు జకార్తా ఆసియా క్రీడల్లో తజిందర్పాల్ సింగ్ స్వర్ణ పతకాన్ని సాధించాడు. తాజిందర్పాల్ సింగ్ మొదటి రెండు ప్రయత్నాలు ఫౌల్ అయ్యాయి. దాని కారణంగా. తజిందర్పాల్ సింగ్ తన మూడో ప్రయత్నంలో 19.21 మీటర్ల త్రోతో తదుపరి రౌండ్కు అర్హత సాధించాడు. తొలి రెండు ప్రయత్నాల్లో ఫౌల్ చేసిన తజిందర్పాల్ సింగ్ మూడో ప్రయత్నంలో 19.51 మీటర్లు విసిరాడు. ఆ తర్వాత తాజిందర్పాల్ సింగ్ నాలుగో త్రోలో 20.06 మీటర్లు విసిరారు. ఆ తర్వాత ఐదో త్రో మళ్లీ ఫౌల్ అయింది. తాజిందర్పాల్ సింగ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తర్వాత భారత్ బంగారు పతకాల సంఖ్య 13కు చేరింది. ఇవే కాకుండా 16 రజతాలు, 16 కాంస్య పతకాలను గెలుచుకుంది. దీంతో భారత్ పతకాల సంఖ్య 45కి చేరింది.



## చైనా చేతిలో ఓడిన భారత బ్యాడ్మింటన్ జట్టు..
## చేజారిన పసిడి పతకం




చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు చరిత్ర సృష్టించే అవకాశాన్ని కోల్పోయింది. చైనాతో జరిగిన స్వర్ణ పతక పోరులో భారత్ ఓటమి పాలైంది. దీంతో భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఈవెంట్లో భారత్ అద్భుతంగా ఆరంభించినప్పటికీ.. చైనా కమ్ బ్యాక్‌తో తదుపరి మూడు మ్యాచ్లో విజయం సాధించి భారత్ను ఓడించింది. ఈ మ్యాచ్లో భారత్ తరఫున లక్ష్య సేన్ సింగిల్స్ మ్యాచ్లో మొదటి స్థానంలో నిలిచాడు. 22-20, 14-21, 21-17తో తన మ్యాచ్ను గెలుచుకున్నాడు. ఆ తర్వాత.. డబుల్స్ మ్యాచ్లో చిరాగ్ శెట్టి, సాత్విక్సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ.. యోంగ్ డుయో లియాంగ్, వాంగ్ చెంగ్ జోడీని వరుస సెట్లలో ఓడించి మ్యాచ్లో భారత్కు 2-0 ఆధిక్యాన్ని అందించింది. మూడో మ్యాచ్లో కిదాంబి శ్రీకాంత్ షిఫెంగ్ లీతో తలపడ్డాడు. తొలి సెట్లో షిఫెంగ్ 24-22తో కిదాంబిని ఓడించాడు. ఆ తర్వాత.. ఈ మ్యాచ్లో చైనా రెండో సెట్లో 21-9తో శ్రీకాంత్‌పై ఏకపక్ష ఓటమితో పునరాగమనం ప్రారంభించింది. ఈ ఈవెంట్ నాల్గవ మ్యాచ్ డబుల్స్ ఆడిన భారత జంట.. ధృవ్ కపిల్, సాయి ప్రతీక్ రంగంలోకి దిగారు. వారు 21-6, 21-15 తేడాతో వరుసగా రెండు సెట్లలో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. కీలకమైన ఈ మ్యాచ్లో భారత్ తరఫున ఆడిన మిథున్ మంజునాథ్ కూడా నిరాశపరిచి చైనాకు చెందిన వెంగ్ హాంగ్యాంగ్ ప్లేయర్తో వరుసగా రెండు సెట్లలో ఏకపక్షంగా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మిథున్ మంజునాథ్ తొలి సెట్ను 21-12తో కోల్పోగా, రెండో సెట్లో 21-4 తేడాతో ఓటమి పాలయ్యాడు.

## ఆసియా గేమ్స్‌లో హైడ్రామా..
## చివరకు సిల్వర్ మెడల్‌తో మెరిసిన తెలుగు తేజం!




ఆసియా క్రీడల్లో తెలుగు తెజం జ్యోతి యర్రాజీ మెడల్‌తో మెరిసింది. మహిళల 100 మీటర్ల హర్డిల్స్లో ఆమె రాణించింది. ఈ రేసు మొదట్లో చైనాకు చెందిన వుయాన్నీ.. రేస్ మొదలవడానికి క్షణం ముందే పరుగు ప్రారంభించింది. ఆ సమయంలో యాన్నీ.. జ్యోతికి ఎడంవైపునే ఉంది. ఆమె పరిగెత్తడం మొదలు పెట్టగానే జ్యోతి కూడా పరుగు మొదలు పెట్టింది. దీన్ని 'ఫాల్స్ స్టార్ట్'గా గుర్తించిన న్యాయనిర్ణేతలు.. వీళ్లిద్దర్నీ రేసు నుంచి తప్పించాలని అనుకున్నారు. అయితే దీనికి జ్యోతి ససేమిరా అంది. నిర్వాహకులతో చాలాసేపు ఈ విషయంపై చర్చించింది. సుదీర్ఘ చర్చల తర్వాత.. జ్యోతి, వు ఇద్దరి వీడియోను సమీక్షించాలని నిర్వాహకులు నిర్ణయించారు. అయితే ఆ లోపు ఇద్దర్నీ రేసులో పాల్గొనేందుకు అనుమతించారు. అయితే ఈ ఘటన వల్ల జ్యోతి స్టార్ట్ కొంచెం తడబడింది. ఈ కారణంగా ఆమె సాధారణం కంటే స్లోగా రేస్ మొదలు పెట్టింది. అయితే రేస్ మధ్యలో ఈ ఆలస్యాన్ని కవర్ చేసుకున్న ఆమె 12.91 సెకండ్లలో రేస్ పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఆమెకు రజతం పతకం దక్కుతుందని అంతా అను కున్నారు. ఈ రేసు పూర్తయిన తర్వా కూడా వీరి 'ఫాల్స్ స్టార్ట్' వీడియో రివ్యూ పూర్తవలేదు. దీంతో ఫలితాలను వెంటనే ప్రకటించలేదు. వీడియో సమీక్ష తర్వాత వుది 'ఫాల్స్ స్టార్ట్' అని తేలింది. దీంతో ఆమెపై నిర్వాహకులు అనర్హత వేటు వేశారు. టీఆర్16.8 నిబంధనల ప్రకారం అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇలా వు నిష్క్రమించడంతో జ్యోతి రెండో స్థానంలో రేసు ముగించినట్లు అయింది. ఈ క్రమంలో జ్యోతి ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని భావించిన అధికారులు.. ఆమె రేసు ఫలితాన్ని గుర్తించారు. ఆమెను రజత పతకంతో సత్కరించారు.



## రవితేజతో రాశి ఖన్నా ?

మాస్ మహారాజా రవితేజ హీరోగా ప్రస్తుతం టైగర్ నాగేశ్వర రావు మూవీ తెరకెక్కుతోంది. అయితే, గతంలో తనతో డాన్ శ్రీను, బలుపు, క్రాక్ వంటి సక్సెస్ ఫుల్ సినిమాలు తీసి మంచి హిట్స్ అందించిన గోపీచంద్ మలినేనితో రవితేజ మరొక మూవీ చేయడానికి సిద్ధం అయిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గురించి ఇప్పుడు ఓ సరికొత్త రూమర్ వైరల్ అవుతుంది. రవితేజకి జోడీగా రాశి ఖన్నా ఈ చిత్రంలో సెకండ్ హీరోయిన్‌గా నటిస్తుందట. ఇప్పటివరకు ఈ వార్తపై అధికారక ప్రకటన అయితే రాలేదు. మరి రవితేజ సినిమాలో రాశి ఖన్నా నటిస్తోందేమో చూడాలి. ఇక ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క పూర్తి వివరాల అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నట్లు తెలుస్తోంది. అలాగే రవితేజ, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో మరొక మూవీ ఈగిల్ ను కూడా చేస్తున్నారు. ఈ మూవీ రానున్న 2024 సంక్రాంతి కానుకగా విడుదల కానుందని తెలుస్తోంది.

## ఈ సంక్రాంతికి సూపర్‌స్టార్ V/S సూపర్‌స్టార్



2024 సంక్రాంతికి సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి గుంటూరు కారం సినిమా చేస్తున్నాడు. అతడు, ఖలేజా సినిమాల తర్వాత మహేష్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ మూడో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలని మరింత పెంచుతూ ప్రొడ్యూసర్ నాగ వంశీ 'గుంటూరు కారం సినిమా కలెక్షన్స్ రాజమౌళి సినిమా రేంజులో ఉంటాయ'ని చెప్పాడు. దీంతో ఘట్టమనేని అభిమానులు 2024 సంక్రాంతికి మాస్ జాతరకి రెడీ అవుతున్నారు. సంక్రాంతి రేస్ లో గుంటూరు కారం సినిమాతో పాటు కల్కి, హను మాన్, ఈగల్, విడి 13, నా సామీ రంగ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఇన్ని సినిమాలకి థియేటర్స్ ఎక్కడ నుంచి వస్తాయి అనుకుంటూ ఉంటే లేటెస్ట్‌గా సూపర్ స్టార్‌కి పోటీగా సూపర్ స్టార్ దిగాడు. సూపర్ స్టార్ మహేష్ బాబుకి పోటీగా సూపర్ స్టార్ రజినీకాంత్ రంగంలోకి దిగాడు. జైలర్ సినిమాతో కెరీర్ సెకండ్ బిగ్గెస్ట్ హిట్ కోలీవుడ్ సెకండ్ బిగ్గెస్ట్ హిట్ అందుకున్న రజినీకాంత్ 2024 సంక్రాంతికి మళ్లీ ఆడియన్స్ ముందుకి రాబోతున్నాడు. లాల్ సలామ్ సినిమా తో రజినీకాంత్ సంక్రాంతి రేస్‌లోకి వచ్చాడు. లాల్ సలామ్ సినిమాలో రజినీకాంత్ ప్లే చేసింది గెస్ట్ అప్పీరెన్స్ అయినా ఫేస్ ఆఫ్ ది ప్రాజెక్ట్ మాత్రం రజినీకాంత్ మాత్రమే. రజినీకాంత్ పేరు మీదనే, ఆయన ఇమేజ్ మీదనే లాల్ సలామ్ సినిమా థియేటర్ బిజినెస్ ఆధారపడి ఉంది. లాల్ సలామ్ సినిమా పాన్ ఇండియా మార్కెట్‌ని టార్గెట్ చేస్తుంది కాబట్టి తెలుగులో కూడా మంచి నంబర్ ఆఫ్ థియేటర్స్‌ని సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే అనౌన్స్ చేసిన తెలుగు సినిమాలకే థియేటర్స్ దొరకట్లేదు అంటే ఇప్పుడు రజినీకాంత్ కూడా వచ్చి మరింత ఇబ్బందుల్లో పెట్టాడు.

మనం సినిమా
manamcinema

## ఈ చిత్రం నాకెంతో ప్రత్యేకం..
## శ్రుతి హాసన్ ఎమోషనల్ పోస్ట్

ప్రముఖ హీరో కమల్ హాసన్ తనయగా తెరంగేట్రం చేసినా నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు శ్రుతి హాసన్. విభిన్న పాత్రలతో తమిళం, తెలుగు, హిందీ ప్రేక్షకులను అలరించిన ఆమె త్వరలోనే ఇంగ్లిష్ చిత్రం 'ది ఐ'తో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా పలు విభాగాల్లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్కు నామినేట్ అయిందని తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని చెప్పారు. ''ఈ చిత్రం 'గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్క్రీనింగ్స్'కు బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ విభాగంలో నామినేట్ అయింది. బెస్ట్ ఫిల్మ్ కేటగిరీలో 'లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్'కు నామినేట్ అయింది. కోర్ఫు దీవుల్లో పర్యావరణ హితంగా ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. ఈ సినిమా మీకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా'' అని తెలిపారు. అయితే, విడుదల తేదీని ప్రకటించలేదు. 'ది లాస్ట్ కింగ్డమ్' ఫేమ్ మార్క్ రౌలీ ఈ సినిమాలో కథానాయకుడు. డాప్నే ష్మోన్ దర్శకత్వం వహించారు. ఓ దీవిలో మరణించిన తన భర్త అస్థికల కోసం తిరిగి అక్కడికి వెళ్లిన ఓ యువ వితంతువు నేపథ్యంలో సాగే సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రమిది. మరోవైపు, ప్రభాస్ సరసన శ్రుతి హాసన్ నటించిన 'సలార్: స్పీర్' డిసెంబరు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.